
# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*



ప్రభవ ఉగాది
ఏప్రిల్ 4, 1987
వివరాలకు 5వ పేజీ

—

సంగీత మూర్తిత్రయ
దినోత్సవం
మార్చి 14, 1987
వివరాలకు 5వ పేజీ

—

YOUR Q's & OUR A's
P. 21.

"మాండొలిన్"
శ్రీనివాస్
కచ్చేరీ
ఏప్రిల్ 19, 1987
న్యూబ్రున్స్‌విక్, న్యూజెర్సీ
వివరాలకు
18, 19 పేజీలలో
తప్పక
రండి!!!

Non-Profit
Org.
Bulk Rate
US Postage
PAID

To

MARCH
1987

ADDRESS CORRECTION REQUESTED

# We May Not Be Legendary Yet . . .
# But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone will make your home or office more enjoyable.
And we can suggest the best to fit your very personal needs—110 or 220.
But most of all, we know the value of prices that are real.

So Step Into

**ATIF**

**ENTERPRISES**

& Choose Your

**WORLD CLASS APPLIANCE TODAY**

ASK FOR BABU NARSIAH

70-20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565-8574
OUT OF NY CALL TOLL FREE: 1-800-331-7503

---

Specializing in transfer of residence.

మీ ఎలెక్ట్రానిక్ అప్లయన్సెస్ నిమిత్తం సరసమైన ధరలకు
**బాబు నరసయ్యను**
సంప్రదించండి.

# మూల్యం......

నేను ఆమెని ముట్టుకున్నాను... అంటే ఆమెని తాకాను.

నా వయసు ఇరవై యేళ్లు అయినా ముప్ఫయి యేళ్ల వివాహిత ఐన అందమైన ఆడదాన్ని - ఆమె భర్త పక్కన వుండగానే నా చేత్తో ఆమె అందమైన భుజాన్ని చటుక్కున తాకాను.

అఫ్‌కోర్సు! తర్వాత దానికి మూల్యాన్ని చెల్లించాల్సి వచ్చిందనుకోండి.

మరి ఎందుకు తాకానని అడగరేం? అడిగారా... ఒ.కె. అయితే తప్పకుండా చెప్తాను.

ఆ రోజు——

సూర్యుని ప్రచండమైన ఎండ వేడికి - వాతావరణంలోని గాలి తేలికపడ్డదై అంతులేని వేగంతో వీచే గాల్పులుగా మారి - దానికి బస్సువేగం తోడై కిటికీల లోంచి గూబల్ని అదర గొడ్తుండగా-

రిలీఫ్ కోసం సిగరెట్ కాల్చబోతూ - ఎందుకో నా ముందు సీట్లో కూర్చున్న ఓ కుర్రవాడిపై నా చూపు ప్రసరించాను. అతడి చూపులు నాకవతలి ప్రక్కగా కూర్చున్న ఆమె అద్భుతమైన వక్ష స్థలాన్ని తడుము తున్నాయ్.

దానిక్కారణం——

బస్‌లో ప్రయాణం చేస్తూ — మగతగా నిద్రపోతున్న ఆమె పైట కొంగు పూర్తిగా కిందికి జారిపోయింది. జాకెట్లోని ఆమె అందాలు బస్సు కుదుపులకి మంద పవనాలకి చిలిపిగా కదలాడే జవరాలి ముంగుర్లలా - తామ రాకుపై పడ్డ నీటి బొట్టు కిందనున్న అలల కదలికకి వూగినట్లుగా - నాట్యం చేస్తున్నాయి.

ఆ మనోహరమైన దృశ్యం నుంచి - అతి కష్టం మీద నా దృష్టి తప్పించాను.

ఆ కుర్రాడు మాత్రం ఈ లోకంలో లేడు.

మరామె భర్త ఏం చేస్తున్నాడని మీలో ఎవరికైనా అనుమానం రావడం - ఆమె వివాహిత అన్నంత సహజం! బస్ కిటికీలో మోచేతి నుంచి -దానిపై తల ఆన్చి నిద్రపోతున్నాడు.

అయితే నా వెనుకగా ఓ ముగ్గురు ఆకతాయి కుర్ర వాళ్లు వున్నారు. అదృష్టవశాత్తూ - ఈ కమనీయ దృశ్యకావ్యం వాళ్లు మూడలేదు. వాళ్లు అక్కడ్నించి లేచి నిలబడే వరకూ వారి కటువంటి అవకాశం లభించలేదు.!

నేను తనని గమనించడం గ్రహించి - నాముందు కుర్రవాడు తదేకంగా మాడ్డం మాని తరచు మాడసాగాడు.

ఆమె నలుగురిలో అల్లరి కాకుండా నవమి పందిట్లో వేసే 16 ఎం. ఎం. సినిమాలా కాకూడదంటే - లేపాలి - నిద్ర నుంచి ఆమెని మేల్కొలపాలి!

కానీ - ఎలా?

మరోసారి ఆమెకేసి మాశాను.

మూసుకొని వున్న ఆమె సున్నితమైన కనురెప్పలు కాటుకతో నిండి - తుమ్మెదలే వున్నాయన్న భావన కల్గిస్తున్నాయ్.

ఆమె నోరు - ముడుచుకున్న అందమైన పెదవులతో - మరీ మరీ మూడాలన్పించేలా వుంది.

కానీ ఆమెని లేపడం ఎలా? ఏం చేయాలి!

రెండు మూడు క్షణాలు ఆలోచించి ఓ స్థిర నిశ్చయానికొచ్చాను.

మరుక్షణం——

నా చేయి మిసమిసలాడుతున్న ఆ భుజాన్ని మెరుపులా తాకి - దూరంగా జరిగింది.

మరో క్షణం గడిచేసరికల్లా——

ఆమె కళ్లు తెరవడం - ఆ చేయి నాదేనని తెల్సుకోవడం - వెంటనే ఆమె చెయ్యి నా దవడ్ని ఢీ కొనడం జరిగిపోయాయ్. అయితే ఆమె మాత్రం తన కొంగు సంగతి పట్టించుకోలేదు.

నా కాశ్చర్యం వేసింది. అంతలోనే - అది మాసి మిగిలిన మగాళ్లంతా తమ ప్రతాపాన్ని మాపించి - ఆమెని ఆకర్షించాలని చేసిన ప్రయత్నంలో - నా రెండు వెంపలూ బాగా పండిన దానిమ్మ పళ్లలా విడిపోయాయ్. నా ముక్కు నోటిని స్థానభ్రంశం చేసింది. నా రెక్క గూళ్లు పక్కకి జరిగాయ్. నా మొహం ఆకుల చాటున వున్న గుమ్మడి కాయలా చేతుల చాటుకు పోయింది.

నగుబాటు నుంచి ఆమెని తప్పించడంకోసం నే చేసిన పనికి చెల్లించిన మూల్యం ఇదే!

యం. వి. యస్. శర్మ



# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాహిత్య పత్రిక

సంపుటి 4. మార్చి, 1987 సంచిక: 3

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )

77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees**
1986–1988

President
Dr. Rama K. Jonnada
(201)267–1764

Vice President
Mr. Ram Ammanamanchi
(718)565–7543

Secretary
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick NJ 08816
(201)821–4268

Treasurer
Ms. Nirmala Akkapeddi
(201)267–7424

**Committee Chairpersons**

Cultural
Mr. Chintalpati S. Sastri
(201)390–4037

Educational
Mr. Sankara Rao Polepalli
(201) 364-7422

Literary & Public Relations
Dr. K. V. Rao
(718)886–4647

Philanthrophic
Ms. Mangala Gouri Manikonda
(201)297–7422

Social
Ms. Vijayalakshmi Chimmiri
(718)445–6098

*Editor*
Dr. Kidambi Raghunath
1, Woodlake Dr.
Piscataway, NJ 08854
(201)463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


అట్టమీది బొమ్మ: "కటాక్షం కుర్యాత్" — చిత్రకారుడు: "సాని" విజయవాడ

**మా మాట :** చూస్తుండగానే అక్షయ దాటి మళ్ళీ 60 సంవత్సరాలు మొదలయ్యే ప్రభవ వచ్చింది. ఈ ఏప్రిల్ 4 వ తేదీ మనమందరం వేడుకలు చేసుకుంటున్నాం. (వివరాలు 5వ పేజీలో). మొట్టమొదటిసారిగా "కలిపురుషుడు" అనే హాస్యనాటకను, పౌరాణిక వేషాలతో ప్రదర్శించబడుతున్నది. అదే సమయంలో "పెద్రిగారాబం" అనే చిన్నారుల నాటిక కూడా. అందరూ రండి! దైవ సంపన్నమయిన సంగీత ప్రభలతో వెలుగొందుతున్న మాండొలిన్ వాద్యనిపుణుడు చిరంజీవి శ్రీనివాస్ సంగీత కచ్చేరీ కూడా యీ నెలలోనే (వివరాలు 18,19 వ పేజీలలో). ప్రతి యేడాది నిర్వహించే త్రిమూర్తి కార్యక్రమంలో మన సభ్యులచే కూర్చబడిన "శ్రీత్యాగరాజవైభవం" మార్చి 14వ తేదీన (వివరాలు 5వ పేజీలో). ప్రతినెలా మీ సమస్యలూ, మా జవాబులూ వెలువడుతున్నాయి. ఎక్కువ సంఖ్యలలో పాల్గొంటారుగా! ఆగష్టు నెలలో తెలుగుజ్యోతి కోసం ప్రదర్శింపబడుతున్న నాటకము. ఎంతోమంది ఔత్సాహిక కళాకారులు, కార్యకర్తలు, ప్రోత్సాహకులు సహాయం చేస్తున్నందువల్ల మన తెలుగు కళాసమితి దిన దిన ప్రవర్ధమానం చెందుతున్నది. ఈనాటికి 154 మంది యావజ్జీవ సభ్యత్వం స్వీకరించారు. మరింకెంతమందో కావాలి. సలహాలు కూడా. ఈ నెల స్థలాభావం వల్ల శృంగారతరంగిణి, మాయావినోదం, వ్యాధులతో యుద్ధం ప్రచురించబడలేదు. వచ్చేనెల నుండి మళ్ళీ ప్రారంభిస్తాం. వచ్చేది ఉగాది సంచిక. రచనలను పంపండి. ఉగాది శుభాకాంక్షలతో భవిష్యత్తు సర్వాంగసుందరంగా వుండాలని ఆశిస్తూ...

రామకృష్ణ జొన్నాడ

(KR)

## విషయసూచిక ..........INDEX :


1. మా మాట ........................ 4
2. మూల్యం.. కథ... యం.వి.యస్.శర్మ ........ 3
3. ఉగాది, మూర్తిత్రయ దినోత్సవ వివరాలు ........ 5
4. వార్తలు, ఉత్తరాలు ........ 6,7
5. ధ్యానం.. రాణీ అంబరావ్ ........ 8
6. 20 QUESTIONS ... KV RAO ........ 9
7. అర్రేంజ్‌మెంట్... కథ.. బండారు లక్ష్మి ........ 10,11
8. హరహర మహాదేవ.. కథ... ఆదికొండ శివకుమార శర్మ ... 12,13
9. SRIMANNARAYANASTAVAM .. VENKAT KANUMALLA ... 14,15
10. QUESTION OF THE MONTH ........ 14
11. పండంటి సంసారానికి ఫార్ములా.. కథ.. రవికృష్ణ .... 16,17
12. MANDOLIN CONCERT NEWS ........ 18,19,20
13. YOUR Q'S & OUR A'S ........ 21
14. శివరాత్రి జాగరణ.. కథ.. ఆలివేలుమంగ శాస్త్రి .... 22,23
15. MATRIMONIAL ........ 24
16. సుందర కాండము ... ఉషశ్రీ ........ 25,26,27
17. పూజారి కోడలు.. కథ.. కె. సరోజ ........ 28,29,30,31
18. మార్నింగ్ వాక్.. కథ.. యలమర్తి అనూరాధ ........ 31
19. నెచ్చెలి-ముచ్చట.. కవిత.. కిరణ్మయి ........ 31
20. YOUR TAXES ..... DAMA VENKAIAH ........ 32
21. ANSWERS TO QUESTIONS ........ 33



ADVERTISERS: 1. Air India ..34;Ali Enterprises..29;ATIF..2;B&A Securities..25;Bank of Baroda..21;Bank of India..6;Century 21..16;Coral & Jade Novelty..14;Dama Venkaiah..24;Data Guru..7;Delhi Palace..8;Forth Marketing..30;India Bazaar..22;Jewels India..3;Kamala Enterprises..6;Kasthuri Potharaj M.D...12;Krishna Vempaty..17;Lakshmi Palace..20;Lakshmi Vadapalli M.D...16;Madras Sari Center..9;Murthy Mukkavilli..27;Paul Rajan..27;Prasad Gudavalli M.D...17;Radhika Nagubandi..17;R.K. Video..26;R.V. Yerramilli M.D...20;Sapna Sarees..35;Sam & Raj..36;Sari Emporium..23;Skyline Travels..11;State Bank of India..15;Thoga Viswam..24;Vijaya Radhakrishna M.D...7;VRD Systems..26;Neetha Corals..20.

*Please Patronize Our Advertisers:*



**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

# తెలుగు కళా సమితి
నిర్వహించు
# ప్రభవ ఉగాది
వేడుకలు

ఏప్రిల్ 4, 1987, శనివారం, మధ్యాహ్నం 3 గం॥
కనాకమాక్ మిడిల్ స్కూల్, పిస్కాటవే, న్యూజెర్సీ
**కార్యకమము:** ప్రార్థన గీతం, భరతనాట్య ప్రదర్శనలు, పాటలు, పద్యములు, కూచిపూడి నృత్యం మరియు **"కలిపురుషుడు"** హాస్యనాటిక, సముచిత వేషములతో, **"వెర్రిగారాబం"** (మారిస్ కౌంటీ తెలుగు స్కూలు పిల్లలచే) చిన్న ఏకాంకిక, చిన్నారుల బృందనృత్యం, మరియు **విందు భోజనం.**
**అందరూ వచ్చి మరో అరవై సంవత్సరముల ప్రారంభమునకు స్వాగతం చెప్పండి.**
ప్రవేశ విరాళం: పెద్దలు (సభ్యులు) $5, ఇతరులు: $6
పిల్లలకు (18 సం॥ లోపు), విద్యార్థులు: $3.

# The Telugu Fine Arts Society, Inc.

CORDIALLY INVITES YOU TO A GRAND CELEBRATION OF

## UGADI CELEBRATIONS

ON APRIL 4, 198_ , SATURDAY, AT 3.00 P.M.
AT CONACKAMACK MIDDLE SCHOOL, WITHERSPOON STREET
PISCATAWAY, NEW JERSEY

PROGRAM:

Prayer Song, Bharata Natyam, Kuchipudi items, Songs, Poems with a grand mythological hilarious play "KALI PURUSHUDU" with appropriate costumes, "VERRI GARAABAM", a short play by Morris County Telugu School students, a group dance by the tiny tots and SUMPTUOUS DINNER.

Please join us in welcoming another SIXTY YEAR cycle.

For information: Mr. C.S. Sastry (201) 390-4037, Mrs. Mangala Gouri Manikonda (201) 297-7422, Mrs. Vijayalakshmi Chimmiri (718) 445-6098, Rama K. Jonnada (201) 267-1764 and other Trustees.
DONATION: Member Adults: $5, Non-Member Adults: $7
Children under 18 & Students: $3

**Directions;**
287 North to South Randolphville Road Exit-After ramp make a right-First light make left onto New Brunswick Rd.-After3/4 mile it becomes Hoes Lane - Pass Centennial Ave.-At 6th light make a right onto Park Av.-First Right is Witherspoon Street-School is 1/8 mile on right.
287 South to Possumtown Rd Exit-Right at Ramp-Left at first light(Centennial Av.)-Right Make right on Hoes Lane-Sixth light right onto Park Av.-First right onto Witherspoon St-School on Rt.
Verrazano-Narrows-to 278 West to 440 South to Outerbridge crossing to 287 North. Lincoln & Holland Tunnels-NJTP South-Exit 10 to 287 North.GSP S tol So. to 287 No.

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.
in cooperation with the
## TELUGU CULTURAL CENTER

CORDIALLY INVITES YOU TO A GRAND CELEBRATION OF

# SANGEETA MURTHY TRAYA DINOTSAVAM

(IN HONOR OF SARVASRI THYAGARAJA, SYAMA SASTRI, MUTHUSWAMY DIKSHITAR)

**ON MARCH 14, 1987 SATURDAY, AT 9.30 A.M.**
**at FOOD SCIENCES AUDITORIUM, COOK COLLEGE,**
**RUTGERS UNIVERSITY, NEW BRUNSWICK, NJ.**

PROGRAM

| | | |
|---|---|---|
| 9.30 - 10.00 am | - | Pooja |
| 10.00 - 11.00 am | - | Group Singing of Kritis of Trinity |
| 11.00 - 12.30 pm | - | Vocal & Instrumental Music by Children |
| 12.30 - 1.30 pm | - | Lunch |
| 1.30 - 2.30 pm | - | SRI THYAGARAJA VAIBHOGAM - Gana Rupaka Karyakramam - Produced by Smt. Alivelu Manga Sastry |
| 2.30 - 4.00 pm | - | Vocal & Instrumental Music by Adults |


## తెలుగు కళా సమితి, తెలుగు సంస్కృతి కేంద్రం
సహకారంతో నిర్వహించు
## సంగీత మూర్తిత్రయ దినోత్సవము
(సర్వశ్రీ త్యాగరాజ స్వామి, శ్యామ శాస్త్రి, ముత్తుస్వామి దీక్షితార్ గారలను సంస్మరిస్తూ)

మార్చి 14, 1987, శనివారం, ఉదయం 9.30 గంటలకు ఫుడ్ సైన్సెస్ ఆడిటోరియమ్, కుక్ కాలేజీ, రట్గర్స్ యూనివర్సిటీ, న్యూబ్రన్స్విక్, న్యూజెర్సీ లో


కార్యక్రమం:

| | |
|---|---|
| 9:30 - 10.00 | పూజ |
| 10:00 - 11.00 | పంచరత్న కీర్తనలు॥ |
| 11:00 - 12.30 | పిల్లల గాత్ర, వాయిద్య సంగీతం |
| 12.30 - 1.30 | మధ్యాహ్న భోజనం |
| 1.30 - 2.30 | "శ్రీ త్యాగరాజ వైభోగము" గాన రూపక కార్యక్రమము - నిర్వహణ: శ్రీమతి అలివేలు మంగ శాస్త్రి |
| 2.30 - 4.00 | పెద్దల గాత్ర, వాయిద్య సంగీతము. |

For information on participation till March 7, 1987: Mr. Sankara Rao Polepalli (201) 264-7422; Mr. C.S. Sastry (201) 390-4037; Mrs. Prabha Raghunath (201) 463-0876; Mrs. Amba RAo (718) 463-5472; Dr. Rama K. Jonnada (201) 267-1764; Mrs. Manu Das (201) 463-8832: **ONLY THE KRITIS OF THE TRINITY SHOULD BE PRESENTED.**



DIRECTIONS: New Jersey Turnpike to Exit 9 to Rt.18 North or West to Rt.1 South*-Garden State Parkway to Rt. 1 South*- Rt.287 North or South to Rt.1 South* -*ON RT.1 SOUTH AFTER PASSING SEARS ON THE RIGHT IN NEW BRUNSWICK, NJ TAKE THE College Farm Road EXIT. AT THE YIELD SIGN MAKE RIGH AND AFTER 3/4 MILE MAKE RIGHT INTO THE PARKING LOT. ON RT. 1 NORTH AFTER ROUTE 130 TAKE College Farm Road EXIT. FOLLOW THE ROAD TO THE RIGHT, UNDER RT.1 AND AFTER PASSING SQUIBB ON LEFT MAKE LEFT AT THE YIELD SIGN. AFTER 3/4 MILE MAKE RIGHT INTO PARKING LOT OF THE FOOD SCIENCES BUILDING.



## వార్తలు

1. మన సంఘ సభ్యులయిన ఈ క్రింది దంపతులకు పుత్రుల జనన సందర్భముగా తెలుగు కళా సమితి అభినందనలు తెలుపుతున్నది. చిరంజీవులకు ఆశీస్సులు.
   a. జనవరి 12వ తేదీన, శ్రీ చలికొండ దుర్గాప్రసాద్, శ్రీమతి ఐరావతులకు, చి. నిత్య కళ్యాణి.
   b. ఫిబ్రవరి 6వ తేదీన, శ్రీ ఉన్నవ ప్రసాద్, శ్రీమతి రేవతి దంపతులకు చి. వినయ్.
   c. డిసెంబరు 9, 1986న డా. ఉషశ్రీ, డా. శ్రీకుమార్ దంపతులకు పుత్రిక. (ఉషశ్రీ) శ్రీ కృష్ణమూర్తి వెంపటి, శ్రీమతి హంసగారల పుత్రిక.

2. Heart & Hand for the Handicapped invites you for the annual FUND RAISING LUNCHEON on Sunday, the 22nd March, 1987 at 11.30A with Live Indian Music by SOUNDS OF ASIA (of Houston,TX) at RAGA Restaurant (48th St. Between 5th & 6th Avenue, New york,NY Chief Guest: Hon. P.A. Nazareth, Consul General of India. Admission by Donation $100 for two. HHH is a registered Non-Profit Tax Exempt Organization.

3. కర్ణాటక మ్యూజిక్ అసోషియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారు ఏప్రిల్ - జూలై, '87 మాసములలో ప్రఖ్యాత సాక్సాఫోన్ విద్వాంసుడు కదిరి గోపాల్ పర్యటన ఏర్పాటు చేస్తున్నారు.

4. మన శ్రేయోభిలాషి, సభ్యులు శ్రీ దాట్ల నాగేశ్వరరావు గారు ర్యాలీ, నార్త్ కరొలైనాకు వెళ్తున్నారు. ఆయనకు క్రొత్త స్థలములో సుఖసంపదలు చేకూరాలని తె.క.స. కోరుతున్నది.


# KAMALA ENTERPRISES
## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$


**OPEN SEVEN DAYS A WEEK**
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

*With the best compliments of*

# Bank of India

(A Government of India Undertaking)



**It is the quality of service that makes the difference.**

- ◇ **Checking and Savings Accounts (at New York Branch)**
- ◇ **Certificates of Deposit including Euro dollar deposits**
- ◇ **Remittance Facilities**
- ◇ **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

## ఉత్తరాలు:

"మీరు క్రిందటి నెలలో పంపిన 'తెలుగు జ్యోతి' .... అందింది. చాలా సంతోషించాము... తెలుగు జ్యోతి గతంలో నేను ఇండియాలో చూసినదాని కంటే ఇప్పుడు ఇంకా బాగుంది. సంక్రాంతి సంచిక.. ఆంధ్రదేశంలోని సంక్రాంతి సంబరాలు కళ్ళకు కట్టినట్లుంది. ఇకపోతే ఈ సంచిక తెలుగు జ్యోతి వెలిగింది దేదీప్యమానంగా. చేతివ్రాత ఎక్కువగా లేకపోవటం వల్ల.. ప్రకటనలు ఇంతకు ముందుకంటే క్రమ పద్ధతిలో వుండటంవల్ల జ్యోతి (ఈనెల) అత్యంత ఆకర్షణీయంగా వుంది. సందర్భానుసారంగా వేస్తున ముఖచిత్రాలు - కవితలూ పఠితలకు ఆసక్తికరంగా వున్నాయి...... ఇక్కడినుండి పత్రికకు నేను చేయగలిగిందేమైనా వుంటే.. చెయ్యడానికి నేనెప్పుడూ సిద్ధమే. ...సెప్టెంబరు మాసంలో "తెలుగు తల్లి" వార్షికోత్సవాల సందర్భంగా మిమ్మల్ని ఇక్కడికి ఆహ్వానించాలని మా ఉద్దేశ్యం. మీరు ఎంతో శ్రద్ధ తీసుకుని ఇంత చక్కటి పత్రికను తెలుగు ప్రజానీకానికి అందించటం .. ఎంతైనా అభినందనీయం. మీ కృషికి మా సహకారం.. మీ పత్రిక పట్ల మా అభిమానం - ఎప్పటికీ వుంటాయని తెలియజెయ్యడానికి ఆనందిస్తున్నాను.


— కే. సరోజ, సంపాదకురాలు

TELUGU TALLI ASSOCIATES, 1050 MARKHAM ROAD, # 803
SCARBOROUGH, ONTARIO, CANADA M1H 2Y7.

---

కెనడాలోని టొరాంటో ప్రాంతం నుండి ప్రప్రథమంగా వెలువడిన "తెలుగుతల్లి" ద్వైమాసిక తెలుగుపత్రిక బాగుంది. అక్కడ నివసిస్తున్న తెలుగువారు కలిసి, తెలుగు సంస్కృతి, తెలుగు జీవనానికి ప్రతీకగా, రచయిత్రి శ్రీమతి కె. సరోజ, భారతంలో కుమారి పురాణం రమాదేవి గారల సంపాదకత్వంలో, ఆంధ్రజ్యోతి వారి సహకారంతో ప్రచురిస్తున్న ఈ పత్రికలో కథలు, వార్తలు, నవలలు, వ్యంగ్య చిత్రములు, హాస్య సంభాషణలు మొదలగునవి ఎన్నో వున్నాయి. మన పత్రిక, "తెలుగు తల్లి" పరస్పరం సహాయ సహకారాలను అందజేస్తున్నాయని తెలుపుటకు సంతోషిస్తున్నాము. తెలుగు కళా సమితి "తెలుగు తల్లి" వార్వ వర్షానికి అభినందనలను తెలుపుతున్నది.

— కి.ర. —




"Swapna sundari"
By Krishna Vemuri
Piscataway, NJ 08854

**FOR SPECIALIZED & PERSONAL CARE**

**FROM NEWBORNS TO TEENS**

VIJAYA RADHAKRISHNA, M.D., F.A.A.P.

(Over 15 Years of Experience)

**OFFICE HOURS BY APPOINTMENT**

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816
**(201) 390-7552**

1034 Stelton Road
Piscataway
NJ 08854
**(201) 981-1399**

**WE DELIVER THE BEST IN THE BUSINESS!**

Hayes IBM HERCULES

SPECIAL SALE ON DEMO UNITS | LATEST IBM-PC AT IN STOCK

EPSON PC jr. PGS apple COMPAQ AMDEK QUADRAM CORPORATION OKIDATA WANG

(Our prices are the lowest in New York)

**DON'T COMPROMISE: COME TO THE SPECIALISTS!**

We Will Write Programs To Meet Your Business Needs.

PERIPHERALS: • MONITORS — all brands • PRINTERS • DISK DRIVES • MODEMS

SOFTWARE: • ACCOUNTING • EDUCATIONAL • MEDICAL • GAMES • TRAVEL AGENCY

**DATAGURU**

75-23 Broadway, Elmhurst, N.Y. 11373 (718) IBM-6100

# ధ్యానం

.. శ్రీమతి రాణీ అంబరావు, FLUSHING, NY.

ధ్యానమనేది ప్రాతః, సంధ్యాకాలములలో చేయుటం మంచిది. అప్పుడు ప్రకృతి చాలా శాంతమై యుండును. దినము రాత్రితోనూ, రాత్రి, దినముతోనూ కలియుటచే ఆత్మిక ధ్యానము చేయు వారికి చాలా అనుకూలముగా నుండును. హృదయమునకు సత్త్వ గుణము సంభవించును. ఉదయకాలమున పకులు వాటి కర్మేంద్రియ వ్యాపారములు మాని వాటి గూళ్ళలో ప్రశాంతముగా, ప్రసన్నంగా వుండును. ప్రతి జీవి వారి వారి అనుకూలమును బట్టి ప్రొద్దున 4 నుండి 9 లోపల, రాత్రి 10 గంటల లోపున ధ్యానించుట మంచిది. దీనివల్ల శారీరిక, మానసిక రుగ్మతలు నశించును. మనస్సు ప్రశాంతిని పొందును. జప, ధ్యానములు చేయుచోటు పవిత్రంగా వుంచవలయును. గంగానదిలో జలము పుష్కలముగా నున్ననూ మనము తీసుకవెళ్ళే పాత్రను బట్టే ఆ పవిత్ర జలము లభించును. కొందరన్నట్లు, ధ్యానము కూర్చునే చేయునవసరం లేదు. మనస్సులో ఎప్పుడో ఒకప్పుడు చేసుకోవచ్చునూ యని. కానీ ఏ విద్యనైనా ఒక క్రమపద్ధతిలో సాధన చేస్తేనే వస్తుంది. Computer విద్యను కళ్ళల్లో చూచి, బుర్రతో చెప్పేస్తానంటే రాదుకదా. శ్రమతీసుకుని, ఒక నిర్దిష్టమైన క్రమము ప్రకారం నేర్చుకోవాలి. సూర్యుడు బయట ఎంత ప్రకాశిస్తున్నా, మనం తెరిచి వుంచిన కవాటముల ననుసరించే ఇంటిలో వెలుతురు వస్తుంది. సూది రంధ్రములో దారము ఎక్కించుటకు ఎంత ఏకాగ్రత కావాలో, అదేవిధముగా సర్వేంద్రియములను సిద్ధపరిచిన మాత్రముననే ధ్యానము వల్ల ఫలితములు వచ్చును. దీపం ఎలా వెలిగించాలి అని ఊరికే కూర్చోకుండా, అందులో చమురు వేసి, వత్తి నుంచి, చేత్తో వెలిగిస్తేనే గానీ దీపం ప్రకాశించదు. ధ్యానములలో నిర్గుణ ధ్యానము, సగుణ ధ్యానము అను రెండు రకములు. సగుణ ధ్యానములో మీకు యిష్టదేవతా రూపమును దృష్టిలో నుంచుకుని ధ్యానించుట. నిర్గుణ ధ్యానములో స్వస్వరూప తరవతిలో, తానే బ్రహ్మగా, తాను సత్త్వ రజో తమో గుణములు లేని వాడనియూ, శుద్ధ స్వయం ప్రకాశుడనియూ ధ్యానించుట. దీనికే సోహం, అజపగాయత్రి అనియు, శివోహం అనియు పేర్లు.

మనకు ఫలమే కావలసినను, ఫలమునకు పుష్పం, పుష్పానికి వృక్షం ఆధారం. అదే రీతిగా జ్ఞాన ఫలము కావలసి యున్ననూ, అనుష్ఠానమను వృక్షము నుండియే భక్తి, ప్రశాంతత అనే పుష్పములు ఉద్భవించి, దాని అంతరాళము నుండి జ్ఞాన ఫలము కలుగును. కనుక వృక్షమును బాగుగా పోషించవలెను. ఈ వృక్షమును జాగ్రత్తగా పెంచగలుగుతేనే ఫలాన్ని పొందగలుగుతాము.

హృదయ విశాలత్వమును బట్టి మానవుడు ప్రకాశించుతాడు. సర్వభూతదయ అనేది దైవ సంపత్తు. ఒకవైపు దైవప్రార్థన చేయుచునూ మరోవైపు ప్రాణులను కాఠిన్యముగా, ద్వేషముతో చూచుచుండుట మంచిది కాదు. భగవంతుడు విశ్వవ్యాపకుడు. సర్వజీవులూ ఆతని అవయవములు. ఏ ప్రాణిని బాధించిననూ అతన్ని బాధించినట్లు అవును. నిజమయిన మహాత్ములు చెప్పేది, చేసేది ఒకటే. ఇతరుల సంతోషమే తమ సంతోషముగా భావిస్తారు.. ఇదే మన పెద్దలు మనకు నిలవవేసిన సంపత్తు. ఈ సంపత్తును నిలబెట్టుకోవటంలోనే వుంది మన బాధ్యత ..... ఓం శాంతిః ✡

---

కొత్త దంపతులు, కొత్తగా కాపురం పెట్టారు. కాపురానికి సరిపడా పాత్ర సామానులు ఆ రోజే ఇంటికి తీసుకువచ్చాడు పాకెట్లతో.

ఆమె గబగబా ఎదురెళ్ళి పాకెట్లు అందుకుని, విప్పిచూసింది అన్నీ ప్లాస్టిక్ సామాన్లే. ఆశ్చర్యపోయింది. వెంటనే అడిగింది.

"ముందు ముందు నా ఆత్మరక్షణ కోసం...." అన్నాడా కొత్త పెళ్ళికొడుకు తాపీగా.



Youth Forum 

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH -- K.V.Rao

In this forum, every month 20 interesting questions will be asked and answers provided elsewhere in this issue. This month, the subject, is about our body.

1. Does the heart ever take any rest in the living person ?
2. How many bones are there in the human body ?
3. What is the commonest cause of deafness ?
4. What two organs continue to grow even when a person is old ?
5. Name two organs/tissues which receive both arterial and venous blood.
6. Name a few 'no blood supply' tissues of the body.
7. Which is the heaviest organ of the body ?
8. What is 'phocomelia' ?
9. Name the 5 essential sensations with which man is born.
10. Which is longer - arm-span or height of the person ?
11. How much kidney do you need for survival (like ½ or ¼ etc) ?
12. Where are the kidneys in relation to navel ?
13. Name the six instincts with which man is born.
14. Name the most disabling disability with which man can ever suffer.
15. People live longest in ........... Where ?
16. Which is the vestigeal organ of the body ?
17. Arthritis - which joint is most commonly effected ?
18. Up to what age does the brain grow ?
19. What are the commonest symptoms of cancer, hypertension and diabetes ?
20. Which is the commonest cause of death in India at ages above 55 years ?

Answers on page no......33

---

**telugu fine arts society and andhra jyothi weekly are conducting a short story competition on the occasion of ugadi, 1987. we are conducting these competitions for the last three years. 12 frist prizes of Rs. 300 and 6 consolations prizes of Rs. 150 will be awarded. in addition 12 prizes for the cartoons will also be awarded. We very much appreciate your donations for this enormously popular contest. Please mail checks to our treasurer. THANKS!**


# MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202
By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

తెలుగు కళాసమితి(న్యూజెర్సీ)వారి 1986 మినీ కథల పోటీలో100/-లు కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

చలిగాలి మంచితనంలా వంటెని చల్లబరుస్తోంది. పల్చటి ఎండ ఆత్మ విశ్వాసంలా వెచ్చదనాన్నిస్తోంది. రెండిటికీ స్వంత దారులా నిఠారుగా నడుస్తున్న నందిని ప్రక్కన మారుతీకారు ఆగడం చూసి- ఆగింది.

"చాలా రోజులక్కనిపించావు నందినీ- యింటికెళ్దాంరా. మా ఆవిణ్ణీ- పిల్లల్నీ చూద్దువుగాని."

# ఆర్గ్యుమెంట్



బండారు లక్ష్మి

అన్నాడు- విజయకుమార్ డోర్ తెరచి.

నందిని కారు తాలూకు దర్జాకో- విజయకుమార్ మీద అభిమానానికో- మారుమాట్లాడకుండా- కారులో ఎక్కి కూర్చుంది.

నందిని దృష్టికి ప్రక్కన కూర్చున్న విజయకుమార్‌కి బదులుగా పెద్దాపురప్పాడు హైస్కూల్లోని పదేళ్ళ కుమార్—

మధ్యాహ్నం భోజనాల టైములో- ఎవరో కుర్రాణ్ణి క్రిందపడేసి- వాడి మీద కూర్చొని పీక నులిమేస్తుంటే- నందిని చూసి పరిగెత్తికెళ్ళి రెండు పిడిగుద్దులు పడేసింది. కుమార్ ఆ కుర్రాణ్ణి వదిలేసి లేచి నిలబడ్డాడు.

"బుద్ధిలేదూ! మీ అమ్మతో చెప్తానుండు- అన్నీ రౌడీ వేషాలు." అంటూ బెదిరించింది. చల్లబడి పోయాడు కుమార్. పదవ తరగతి క్లాస్‌లో లాంగ్ బెల్ కొట్టాక పిల్లలంతా జనగణమణ పాడుతుంటే-శాంత పైట కొంగుకు- స్టిక్కర్ లాంటిది అంటించాడు కుమార్.

ప్రార్థన అయ్యేవరకూ వూరుకొని ఆపు చేసింది నందిని.

"బుద్ధి లేదూ- ఒక క్లాసులో పిల్లలం- బయట పిల్లలు ఏవన్నా అంటే తిట్టవలసిందిపోయి- నువ్వే యిలా చేస్తావా!" గదమాయించింది నందిని. కుమార్ నోరెత్తలేదు.

వయసులో యించుమించు సమానమయినా- తన మీద పెద్ద రికం చెలాయించే నందినికి- ఒకసారి తన గొప్పతనం చూపించాలనిపించింది కుమార్‌కి.

"విజయకుమార్ ప్యాలెస్." అంది నందిని భవనం వైపు చూస్తూ.

కుమార్ భార్య గీత- మీరజాలగలడా నా గీతను- అన్నట్టు ఠీవిగా వుంది. కనుబొమల దగ్గర్నుంచీ- జీరాడే కుచ్చిళ్ళ వరకూ అందంగా- చిత్రకారుడి గీతల్లా ఖచ్చితంగా వుంచింది. కూతురూ- కొడుకూ- యిల్లంతా మమ్మీ, డాడీ సంస్కృతిని పండిస్తూ బంతుల్లా ఎగురుతున్నారు.

గీత నందినికి యిల్లంతా చూపించింది. గోడలకి తైలవర్ణ చిత్రాలూ, మూలలకి ఖరీదైన శిల్పాలూ- నేలంతా తివాచీలూ- పై కప్పంతా కనకాంబరాలూ- యిల్లు సంపదలకు ఎగ్జి

బిషన్‌లా వుంది.

అందరితోనూ కూర్చుని కాఫీ తాగి- "బావుంది కుమార్- చాలా సాధించావ్." అంది సంతృప్తిగా.

కుమార్ కళ్ళు ఆనందంగా మెరిసాయి. నాలుగు రోజుల తరువాత జరిగే తన కూతురి పుట్టిన రోజుకి మరీ మరీ రమ్మని ఆహ్వానిస్తున్న గీతకు సరేనని చెప్పి- వచ్చేసింది.

డ్రైవర్ కారులో దిగబెట్టి వెళ్లిపోయాడు.

కారులోనించి దిగడంచూసి- పక్కింటి చంద్రరావ్- క్రరకాలు ఆనించుకుంటూ వచ్చి-

"మా అయ్యగారు మీకు తెలుసేటమ్మా?" అన్నాడు.

"ఏ అయ్యగారూ!" ఆశ్చర్యంగా అడిగింది నందిని.

"ఆరేనమ్మా విజయకుమార్ బాబుగారు. ఆరి ఫేక్టరీలోనే గదా నేను పని చేసీ వోణ్ణి- ఇంజన్లో పడి కాలిరిగిపోతే- పాతికి వేలు నష్ట పరిహారం యియ్యమంటే- నేను తాగి వాళ్ల తెలీక యింజన్లో పడ్డానని- మాఫీ చేయించి- ఐదు వేలు చేతుల్లో ఎట్టేడు మా బాబు! పోన్లేమ్మా- ఆళ్ళనే పెద్దోళ్ళయి పోనియ్. రెండు చేతుల్తోనూ తిన్నియ్." నిష్టురంగా అన్నాడు.

చంద్రరావు యింటి దగ్గరే బడ్డీ కొట్టు నడుపుకొంటున్నాడు పొట్టకోసం. నందినికి అయ్యో పాపం అనిపించింది.

మర్నాడు సాయంత్రం నందిని పెద్దాపురప్పాడు వెళ్లింది- తమ్ముడి భార్యకు కూతురు పుట్టిందని. ఉయ్యాల్లో వెయ్యడం అవీ అయ్యాక- మేనల్లుడు మమ్మీ ఆంటీ అంటుంటే విజయ కుమార్ గుర్తొచ్చాడు.

"శంకరమ్మగారు ఎక్కడున్నారు?" అడిగింది తమ్ముణ్ణి.

"ఎక్కడేంటీ- పాతయింట్లోనే- నడువెళ్దాం-" అంటూ లేవదీసేడు.

శంకరమ్మగారు- పండిన బంగినపల్లి మామిడి పండులా అరుగుమీద కూర్చొని ఒత్తులు చేసుకుంటోంది. నలుగురు పిల్లలు చుట్టూ చేరి చదువుకుంటున్నారు.

నందినిని చూసి- "రామ్మా- కూర్చో చాలా రోజులకి కనబడ్డావ్." అంది సంబరపడుతూ.

"యిల్లంతా అద్దెకిచ్చేసేరా!" అంది నందిని కాసేపయ్యాక.

"ఆ చాకిరీ చెయ్యలేక- సందడిగా వుంటారని యిచ్చేసేను."

"ఈ పిల్లలు- " అనుమానంగా అడిగింది.

"ఆ- కాలక్షేపం- కాసేపు చదువుకొని వెళ్తారు" అంది శంకరమ్మగారు.

ఆవిడ చెప్పకపోయినా నందినికి విషయం అర్థమయింది.

"మీ అబ్బాయిని చూసి వచ్చాను " అని చెప్పాలని పించలేదు. కాసేపు కష్టం సుఖం మాట్లాడి వచ్చేసింది.

పుట్టిన రోజునాడు వుదయాన్నే పిలుపు వచ్చింది.

సాయంత్రం దీపాలు పెట్టే వేళకు- వెళ్ళింది నందిని.

గీత మిగిలిపోయిన అతిథులను సాగనంపుతోంది.

"ఏంటీ తెచ్చావ్" అంటూ దగ్గరకూర్చొని- చనువుగా పేకెట్ అందుకొని విప్పేడు విజయ కుమార్.

"పెద్దాపురప్పాడు వెళ్ళి నిన్ననే వచ్చాను. కృష్ణకూతురు పుట్టింది. శంకరమ్మగార్ని కూడా చూసే వచ్చేను. క్షేమంగానే వున్నారు." అంది నందిని.

అట్టపెట్టె లోనించి బయటికి తీసేడు- అందమైన గాజు కూజా. చక్కటి పువ్వులు- ఆకులు- లతలతో చూడముచ్చటగా వుంది.

"వెరీనైస్." అన్నాడు- అంటూనే- "అరే దీనికి అడుగు లేదే-" అంటూ అనుమానంగా చూసేడు నందిని వైపు. నందిని సోఫాలో వెనక్కివాలి సీలింగ్ వైపు చూస్తూ నెమ్మదిగా అంది-

"అది అందానికే కుమార్- ఎవరికీ వుపయోగపడ్డానికి కాదు." ●

మన సమితి సభ్యత్వం త్వరలో పంపించండి

YOUR ARTICLES ARE ALWAYS WELCOME


I A T A

**With Best Compliments From**

"For a fare deal ........" dial

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"........

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,**

307 East 44th. Street Suite 514

New York, N.Y. 10017

All domestic and International Travel.
Prompt and Excellent Service.
Competative Air Travel Fares.

For more information please call:-
Mr.VIVIAN or
Mr.CHALAPATHI N.RAO
Chairman

Tel : 212-573-9016
212-370-9392
Telex : (ITT) 4941370
(answer back) SKYLINE

# హర హర మహాదేవ

....శ్రీ తాడికొండ శివకుమార శర్మ, NEWBRUNSWICK, NJ,

"అడుగడుగున గుడి వుంది. అందరిలో గుడి వుంది" అన్నారు స్వర్గీయ కృష్ణశాస్త్రి గారు. కానీ, ఆ గుడిలోని దేవుణ్ణి చేరగల సంస్కారం, అందుకోగల శక్తి, ఏ కొద్ది మందికో వుంటాయి. అది కూడా పరిస్థితుల మీద ఆధారపడి వుంటుందని గౌతమ బుద్ధుని జీవిత చరిత్ర చదివిన వారికి తెలుసు. ఆత్మ విశ్లేషణ చేసుకోగల సామర్థ్యం వున్న వ్యక్తిలో పరివర్తన కలుగజేయడానికి బడబాగ్ని అక్కర్లేదు - చిన్న నీటి చినుకు చాలు

+ + + + + + + + + + +

సెంట్రల్ ఎక్సైజ్ లో పనిచేస్తూ సగం దేశం తిరిగి రిటైరయిన తర్వాత, పిత్రార్జితమైన ఇల్లుంది, చల్లని గోదావరి ఒడ్డూ కదా అని ఈ మధ్యనే కొవ్వూరు చేరారు విరూపాక్షుడు గారూ, భార్య పార్వతమ్మగారూనూ. కొడుకు మృత్యుంజయుడూ, కూతురు అర్చనా పెళ్ళిళ్ళయి ఎవరి దారిన వాళ్ళు వెళ్ళారు. మృత్యుంజయుడు బొంబాయి BARC లో సైంటిస్టు. కోడలు కమల ఎంత ఆదరణ చూపినా, మనవలు, మనవరాళ్ళకి తాత, బామ్మలపైన ఎంత ప్రేమ వున్నా, అంత పెద్ద నగరంలో విరూపాక్షుడు గారు యిమడలేక పోయారు. అల్లుడు రామేశ్వర్రావు కాకినాడ మెడికల్ కాలేజీలో అసిస్టెంటు ప్రొఫెసరు. కనీసం కూతురైనా పిలిచే దూరంలో వుంటుందిలే అని దంపతులు సమాధాన పర్చుకున్నారు.

విరూపాక్షుడు గారు తన దాదాపు నలభై ఏళ్ళ సర్వీసులోనూ నిజాయితీకి ప్రతిరూపం అన్నట్టుండేవారు. ఆయనకి ఎక్కడికి ట్రాన్స్ఫర్ అయినా అక్కడి ప్రజలు కొందరికి ప్రాణసంకటంగా వుండేది. గాంధీ మహాత్ముడు అనుభవం కోసం ఉద్యోగం వదులుకుని దేశాటన చేస్తే, విరూపాక్షుడు గారికి మాత్రం ఆ అవకాశం ఉద్యోగరీత్యా వచ్చింది. దేశకాల పరిస్థితులు మారుతున్నా, నీతికీ, నిజాయితీకి ఆ పరిస్థితులతో సంబంధం లేదనీ, అవి మార్పులు చెందవనీ మనస్ఫూర్తిగా నమ్మిన వ్యక్తి ఆయన. రెండేళ్ళకీ, మూడేళ్ళకీ జరిగే ప్రయాణాల గూర్చి భార్య విసుక్కుంటే ఆయనే సముదాయించేవారు - "గవర్నమెంటు మనకి ట్రాన్స్ఫర్ల రూపంలో దేశాన్ని చూపిస్తుంటే విసుక్కుంటావేమిటే? ఈ అవకాశం ఎందరికి వుంటుందంటావ్?" అని. పైగా, "నీకున్న ప్రపంచజ్ఞానం (అసలు జ్ఞానం కూడా) పుట్టినప్పట్నించీ విజయనగరంలో బ్రతుకుతున్న మీ అన్నయ్యకుందా?" అని ఆవిడ్ని ఉడికించేవారు.

ఆయన్ని చూడగానే ఎవరికైనా యిట్టే తెలిసిపోతుంది - ఆయన శివభక్తులని. నుదుట మెరిసే పట్టెడు విభూది రేఖలూ, మధ్యన ఎర్రటి కుంకుమ బొట్టు, ఆయన శైవాన్ని వెల్లడిస్తాయి. ఉదయం ఆయన పూజ ముగించి బయట అడుగుపెట్టినప్పుడు ఆయన ముఖ వర్చస్సు చూడగానే నమస్కారం పెట్టాలనిపిస్తుంది. వేదాల్ని పఠించడమే కాకుండా ఆ అపూర్వ గ్రంథాల్లో పూర్వులు గుప్త పర్చిన జ్ఞానాన్ని కాలానుగుణంగా ఆయన అనువదించి చెప్తుంటే వినే వాళ్ళకు కదలబుద్ధి కాదు.

చంద్రునికి కూడా మచ్చ తప్పదన్నట్లు ఆయనకి ఒకే ఒక్క లోపం - శాంత స్వభావం కొద్దిగా లోపించడం. ఆయన ముఖం ఎంత ప్రశాంతంగా వున్నా తుఫాను ఎప్పుడు వస్తుందో అన్నట్లుండేది. ఆయన తాకిడికి ఇంట్లో వాళ్ళకే గాక, ఆఫీసులో వాళ్ళకీ తప్పలేదు. ఆఫీసులోనే గాక, చుట్టాల్లో కూడా ఆయనకి దుర్వాసుడనే పేరుండేది. ఆయన పూజ చేస్తున్నప్పుడు, పిల్లల అల్లరి కూడా సహించలేరాయన. కానీ, ఆయన కోపంలో సుగుణం, అది ఎంతోసేపు నిలవక పోవడం. ఆయనకు ఆ కోపం ఎప్పుడు ఎందుకు వస్తుందో, ఆయనతో నలభై సంవత్సరాలు కాపురం చేసిన పార్వతమ్మగారు మాత్రమే గ్రహించినట్టున్నారు. - ఆయనకి కోపం రాగానే అర్చనని తండ్రి దగ్గర కూర్చోపెట్టేవారు. ఆ కోపం చిటికెలో మాయమయ్యేది. ఆయనకి కూతురంటే పంచప్రాణాలు. ఆ అమ్మాయిని చాలా అపురూపంగా పెంచారు. ఆ అమ్మాయి శాంత స్వభావాన్నీ, ముగ్ధ మోహన రూపాన్నీ చూసినప్పుడల్లా ఆయనకి ఆ కాత్యాయని తమ యింట వెలసిందా అనిపిస్తూంటుంది. ఆమె గజ్జెలు ఘల్లుమంటే తమ యింట్లో లక్ష్మీదేవి వెలసిందా అన్పించేది.

కూతురు పెళ్ళై వెళ్ళిపోయినప్పుడు పార్వతమ్మగారి కన్నా ఆయన ఎక్కువ తల్లడిల్లి పోయారు. ఆయన్ని సముదాయించడానికీ, ఇంటికి రాగానే ఆయన గోడు వినడానికీ ఎవరూ లేని లోటు ఆయనకి బాగా తెలిసింది. కొడుకు యిల్లు వదిలి అప్పటికి చాలా కాలమైంది. మనవలూ, మనవరాళ్ళలో కాలం గడపడానికి వాళ్ళెవరూ దగ్గర్లో లేరు. ఆయన రిటైరయ్యే ముందరి నాలుగేళ్ళూ మాత్రం కూతురుకి దగ్గరగా కాకినాడలోనే ఉండే అదృష్టం కల్గింది. ఆయన కాకినాడ చేరేసరికి మనవడు కృష్ణుడికి అప్పుడే మాటలు వొస్తున్నాయి. ఆ నాలుగేళ్ళూ వాడే ప్రపంచం అన్నట్టు గడిపారు దంపతులిద్దరూ. వాడికి పిట్టకథలూ, పద్యాలూ, ఎక్కాలూ, శివుడి మీద శ్లోకాలు - ఒకటేమిటి తనకు తెలిసినవన్నీ వాడికి నేర్పాలని తాపత్రయ పడిపోయారాయన.

కొవ్వూరు చేరిన తరువాత మొదట్లో క్షణమొక యుగంగా గడిచింది. ముఖ్యంగా రోజంతా ఇంట్లోనే వుండాల్సిరావడం, పైగా బాగా అలవాటైన కృష్ణుడు దగ్గర లేకపోవడం, తీరిక సమయం

(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

OBSTETRICS AND GYNECOLOGY

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 08901

# SRIMANNĀRĀYANA STAVAM
(The Essence of the Four Vedas)

Dr. Venkat N. Kanumalla
Flushing, New York

The entire creation has taken place by the mere will of the premieval and supreme Purusha, Nārāyana. He has become the life energy and mind and other sense organs, besides the five elements; earth, water, fire, air and sky. Brahma, Rudra and Indra are born from Nārāyana. All the progenetors, twelve suns, eleven Rudras, eight Vasus, and all the Gāyatri Mantras are born from Nārāyana. All celestial beings (devi and devatas) are born from Him. It is He who maintains and dissolves all these universes. Nārāyana is Eternal (Nitya). Brahma, Siva and Indra are the manifestations of Nārāyana. Earth, Sky, Time, the eight directions, the seven worlds above and the seven worlds below and the entire space and ether pervading everywhere are but the creations of Nārāyana and His energy. He is the only knower of the past adn the present and the future. Nārāyana is the only one purusha who is without any blemish, ever resplendant, uncontaminated and everpure. There is no other second purusha. One who realizes this will realize Vishnu.

OM is chanted first, NAMA next and NARAYANA afterwards. The one letter OM, two letters NAMA and the five letters NARĀYANAYA constitute the most precious Ashtakshari Mantra. Any one who is chanting this Ashtakshari Mantra "OM NAMO NARAYANAYA" is pleasing Brahma, Siva and Vishnu and Indra and he becomes immortal.

Narayana is the form of eternal bliss, knowledge and is of the form of OM composed of A, U and M. One who is chanting this will be released from the shackles of this mundane world. To reach that Vaikunta, the abode of Narayana, from where there is no returning into this world of miseries, chanting OM NAMO NARAYANAYA is the only way and there is no other way. That supreme lord who is addressed as Brahman, Krishna (the son of Devaki), Madhusudana and paramatma (who is the in-dweller in the hearts of all living entities) is none other than NARAYANA. He is the formless Brahmajyoti, Parabrahma and the Saguna (with form) Bhagawan.

Persons chanting this sacred text will get relieved from all sins and the sinful reactions, will have the same benefit of chanting all the vedas by simply chanting OM NAMO NARAYANAYA and WILL ULTIMATELY REACH NARAYANA. (This last paragraph is from Athrvana Veda)

You have a friend



FOR YOUR EVERY BANKING NEED

STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

శ్రీహరి, గిరీశం, నేనూ ఇంటర్ నుంచి కలిసి చదువుకున్నాం. తార్నాకలో ఒకే గదిలో ముగ్గురమూ కలిసి వుంటూ వుండేవాళ్లం. కలిసే భోంచేసేవాళ్లం. ఒకే కంచంలో తింటూ, ఒకే మంచంలో పడుకోక పోయినా దాదాపు అలానే వుండేవాళ్లం. సినిమాలకెళ్లినా మరెక్కడికెళ్లినా కలిసే వెళ్లేవాళ్లం. ఇలా అంటుకుని తిరగడంవల్లనే మా యితర ఫ్రెండ్స్ మాకు 'ఎంటమీబా స్పీషిస్' అన్న నిక్‌నేమ్ కూడా పెట్టారు (అంటే ఏమిటో నాకు తెలీదు. నేను సైన్సు చదవలేదు). తరువాత గిరి మెడిసిన్‌లో చేరాడు. గ్రాడ్యుయేషన్ అయ్యాక ఇంగ్లీష్ లిటరేచర్ తీసుకుని యూనివర్సిటీలో చేరాను నేను. హరి కూడా ఎమ్.ఎ. స్టాటిస్టిక్స్ తీసుకుని యూనివర్సిటీలోనే చేరాడు. మేం పోస్ట్ గ్రాడ్యుయేషన్ అయిందనిపించాం. గిరి మెడిసిన్ పూర్తిచేసి హౌస్ సర్జనింగ్ మొదలెట్టాడు. మా యిద్దరికీ ఉద్యోగాలు హైదరాబాదులోనే వచ్చాయి.

# పంటంటే సంసారానికి ఫార్ములా

**-రవికృష్ణ**

ఇన్ని మార్పులు వచ్చినా ముగ్గురం బ్రహ్మచారులం అదే రూంలో జీవితాన్ని కొనసాగిస్తూ వచ్చాం. మమ్మల్ని విడదీసేది 'పెళ్లి' ఒక్కటే అనుకునేవాళ్లం. మాలో ముందుగా ఎవడు పెళ్లి చేసుకుంటాడో, ఎవడు ముందుగా విడిపోతాడో అనుకుంటూ వుండేవాళ్లం.

తర్చు 'పెళ్లి' గురించి చర్చ తలయెత్తేది మా ముగ్గురి మధ్య. గిరి ఈ విషయంలో 'పెసిమిస్టిక్' ధోరణిలో మాట్లాడేవాడు. అతనో 'మిసోజినిస్ట్', 'మిసోగమిస్ట్' కూడా (స్త్రీ ద్వేషి సంసార ద్వేషి). "పెళ్లెందుకురా, హాయిగా బాదరబందీలు లేకుండా జల్సాగా, స్వేచ్ఛగా జీవించెయ్యాలి!" అంటుండేవాడు.

నేను గిరితో కొంతవరకు ఏకీభవించినా నా అభిప్రాయాలు కొంచెం విరుద్ధంగా వుండేవి. "నువ్వు చెప్పేది నిజమేననుకో. కానీ స్వేచ్ఛ, ఒంటరితనమూ కొన్నాళ్లకి మొహం మొత్తి మెడకో గుదిబండ తగిలించుకుందాం అనిపిస్తుంది. స్వాతంత్ర్యాన్ని కొంతవరకు తగలేసి బంధనాల్లో యిరుక్కోవాల్సి వస్తుంది. పెళ్లి అన్నది తప్పనిసరిగా చెయ్యవలసిన తెలివితక్కువ పని" (సారీ! ఇంగ్లీష్ సామెతకి తెలుగు అనువాదం యింతకంటె చక్కగా కుదిరి చావటం లేదు) అన్న ధోరణిలో మాట్లాడేవాడ్ని.

హరి మా యిద్దరి వాదనల్ని తీవ్రంగా ఖండించేవాడు.

"మీ యిద్దరి అభిప్రాయాలు తప్పు. భర్త చేతుల్లో అస్తమానమూ దెబ్బలు తింటూ, బానిసల్లా చూడబడే భార్యలున్నారు. భార్యల చేతుల్లో కార్టూన్లలోలా అప్పడాల కర్రల దెబ్బలు తింటూ కుక్కిన పేనుల్లా పడి వుండే భర్తలూ వున్నారు. రెండు సందర్భాల్లోను తప్పు మగవాడిదే".

"అదెలా?" అంటూ నేనూ, గిరీ సందేహం వెలిబుచ్చేవాళ్లం.

హరి చిన్న లెక్చరిచ్చేవాడు, జీవితాన్ని కాచి వడబోసిన పెద్ద ఫిలాసఫర్‌లా.

"భార్యని పోషించేవాడు భర్త. భార్యని ఎంత వరకు చెప్పుచేతల్లో వుంచాలన్నది భర్త చేతుల్లోనే వుంది. ఎప్పటికీ గుర్తుంచుకోండి. స్త్రీకి పూర్తి స్వాతంత్ర్యం ఎప్పటికీ ఇవ్వకూడదు. అది చాలా పెద్ద పొరబాటు. పూర్తి స్వేచ్ఛనిస్తే ఆడవాళ్లు మొగుళ్లని తోలుబొమ్మలుగా ఆడిస్తారు. తల్లిదండ్రుల మంచి, తోబుట్టువుల మంచి విడదీస్తారు. సిగరెట్ తాగడానిక్కూడా పర్మిషన్ తీసుకోవాలంటారు. అలాగని వాళ్లకి స్వేచ్ఛ నివ్వకపోవడమూ తప్పే. అది సంస్కారవంతుల లక్షణం కాదు. వాళ్లకీ ఓ వ్యక్తిత్వం వుందని ఘోషిస్తుంటారు కనుక దాన్ని గౌరవించాలి. కాబట్టి భర్త భార్యకి కొంచెం స్వేచ్ఛనివ్వాలి. కేవలం 'ముప్పై శాతం' స్వేచ్ఛ అన్నమాట. 'డెబ్బై శాతం' కంట్రోలు వుంచాలి. అప్పుడే ఆ కాపురం సవ్యంగా నడుస్తుంది".

నేనూ, గిరీ, హరి చేసే హితోపదేశం — అంటే 70:30 ఫార్ములాని అర్థం చేసుకోడానికి తికమకపడుతూ ప్రయత్నించేవాళ్లం, బుద్ధిమంతులైన విద్యార్థుల్లా.

మరో ఏడాదిలో హరి పెళ్లయిపోయింది. నేనూ, గిరీ పెళ్లికి వెళ్లాం. మరో రెండు నెలలలో హరి రూం నుండి విముక్తుడయి వేరే యిల్లు తీసుకుని కాపురం పెట్టాడు. మేమిద్దరం బ్రహ్మచారులం రూంలో మిగిలిపోయాం. ఓ ఆదివారం మా యిద్దర్నీ భోజనానికి పిలిచాడు.

"ఎందుకురా ఈ ఫార్మాలిటీస్. కొత్త కదా. అప్పుడే నీ మిసెస్‌ని ఇబ్బంది పెట్టడం ఎందుకులే, కొంచెం సెటిలయ్యాక వస్తాం" అన్నాడు గిరి.

అబ్బే అదేం కుదరదు, రావాల్సిందే అంటూ పట్టుపట్టాడు హరి.

మిసెస్ హరి మొదట కొంచెం 'యిది'గా ఫీలయినా తరువాత 'ఫ్రీ'గా మాట్లాడసాగింది. నల్గురమూ భోజనానిక్కూర్చున్నాం. చివరిగా


Century 21

ANN CAIAZZO REALTY, INC.
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

REALTOR® MLS

FOR YOUR EVERY REAL ESTATE NEED

- Buying a home
- Selling a home
- Commercial and Investment property
- Relocation assistance

MURALI B. MANIKONDA
Sales Associate

*Each Office is Independently Owned and Operated*



**LAKSHMI VADAPALLI, M.D.**

ANNOUNCES THE OPENING OF HER OFFICE

For

**INTERNAL MEDICINE**

**AND**

**DIABETES**

at

1950 Highway 27
NORTH BRUNSWICK, NEW JERSEY 08902
Office Hours By Appointment
**Telephone (201) 821-0873**

పెరుగన్నంతో మామిడి పళ్ల ముక్కలు నంజుకుని తింటూ భోజనం అయ్యిందనిపించాం. మిసెస్ హరి చాలా 'కలుపుగోలుతనంగా వుండే మనిషి' అనుకున్నాం. భోజనం చేస్తున్నంతసేపూ ఆవిడ 'నాన్‌స్టాప్'గా గలగలా మాట్లాడుతూనే వుంది. "ఈ సిటీలో పనిమనుషులకు ఇంత ప్రాబ్లం వుంటుందనుకోలేదండీ. ఎవరూ సరిగా చెయ్యటం లేదు. ఒక్క నెలలోనే యిద్దర్ని మాన్పించేశాను" అంది. "అబ్బ. ఇక ఈ అంట్లగిన్నెలన్నీ నేనే కడుక్కోవాలి బాబోయ్!" అని కూడా అంది.

భోంచేసి 'బ్రేవ్'మని త్రేన్చుతూ, హరి లేవబోతుంటే 'ఏయ్, అలా లేచిపోతారేం. మీ ఎంగిలి కంచం ఎత్తి తీసుకెళ్లండి. ఈ ఎంగిలి మామిడి తొక్కలూ, టెంకా ఎవరు శుభ్రం చేస్తారనుకున్నారు? ఈ మధ్య మరీ సోమరితనం ఎక్కువైపోతోంది మీకు!" అంది.

నేనూ, గిరీ బిక్క మొహాలు వేసుకుని ఒకర్నొకరు చూసుకున్నాం. మా యింట్లోనైతే, మా అమ్మకానీ, చెల్లెలుకానీ ఎంగిలికంచం ఎత్తే వాళ్ళు, మగవాళ్లచేత కంచం ఎత్తనివ్వరు. నేనూ, గిరీ మా కంచాల్ని ఎత్తబోతుంటే, "మరేం ఫర్లేదు. మీరలాగే వదిలెయ్యండి" అంది.

"హమ్మయ్య" అనుకుని లేచాం. హరి మాత్రం "హి..హి..హి.." అని యికిలిస్తూ అందరి ఎంగిలి కంచాలు తీసి సింక్‌లో పడవేశాడు. టెంకలూ, తొక్కలూ కూడా శుభ్రంగా తీసిపారేశాడు.

నేనూ, గిరీ డ్రాయింగ్ రూంలో కూర్చున్నాం, వక్కపొడి నములుతూ, టి.వి. ఆన్ చేశాం.

కాసేపటికి టవల్తో చెయ్యి తుడుచుకుంటూ, హరి కూడా వచ్చాడు, "హి..హి.. హి.." అంటూ.

మిసెస్ హరి యింకా వంటగదిలోనే వున్నట్లుంది. వంట గదిలోంచి ధమ ధమా వంటగిన్నెల చప్పుడు వినవస్తున్నది. నేను మెల్లగా అన్నాను. "ఏమిట్రా హరీ, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల గురించి తెగ లెక్చర్లిచ్చేవాడివి కదా, నీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల — అదే 70% 30% ఫార్ములా ఏమయ్యిందీ?"

జవాబుగా హరి, "హి..హి..హి.." అని యికిలించాడు.

మధ్యలో గిరి అందుకుని అన్నాడు. "ఫార్ములా ఏమీ అవలేదులే. అదలానే వుంది. కాకపోతే 'నిష్పత్తి' కొంచెం తారుమారయ్యింది. 70:30 కాస్తా 30:70 అయ్యింది. అంతే కదరా హరీ?"

జవాబుగా హరి మరోసారి "హి..హి.. హి.." అని నవ్వాడు. ●




WITH BEST COMPLIMENTS FROM

DR.PRASAD R.GUDAVALLI

AND

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl,
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**
**ATTORNEY AT LAW**

**49 Maple Avenue, New City, NY 10956**

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914) 634-4004 (evenings)**

**Krishna M. Vempaty**
ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY


1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

# TELUGU FINE ARTS SOCIETY, INC.

PRESENTS A RARE SOUTH INDIAN CARNATIC MUSIC CONCERT BY THE CHILD PRODIGY

# "MANDOLIN" U. SRINIVAS

**WITH GURU R. SUBBARAJU, A. KANYAKUMARI ON VIOLIN AND S.V. RAJA RAO ON MRIDANGAM**



**MASTER U. SRINIVAS**

AT

**HICKMAN HALL 138, DOUGLASS CAMPUS, RUTGERS UNIVERSITY, GEORGE STREET, NEW BRUNSWICK, NEW JERSEY, U.S.A.**

ON

**SUNDAY, APRIL 19, 1987 AT 5:30 P.M.**

**DONATION: $15, $10** (Rights of Admission Reserved)
(TFAS IS A NOT-FOR-PROFIT, TAX EXEMPT CORPORATION)

Mandolin has been associated with the music of mediterranean countries played in court recitals, serenading and in concerts by famous Italian composers. It was believed that this western instrument may not be versatile enough to render the intricacies of carnatic music. But, Master Srinivas, at the tender age of 11, endowed with natural talent, shattered this belief and stunned connoisseurs and critics alike by his virtuousity when he performed at the prestigious Indian Fine Arts Society in Madras. Since then his concerts drew packed halls all over the world. He has toured France, Berlin, Singapore, Australia, Malaysia, U.S.A., Canada, Oman etc. Now at the age of 18, he has become a phenomenon in carnatic instrumental music. He has been bestowed with 'Bala Bhaskara', 'Sangeetha Choodamani', 'Swarna Kishore', 'Raja Lakshmi Award for 1985'. He will be receiving 'K.V. Rao-Jyothi Rao' award during the current U.S. tour.

- The festival of India in France has been acclaimed as a cultural event of the highest artistic quality and significance. This could not have been possible but for your contribution.
  ...*Rajiv Gandhi, Prime Minister of India*
- His nimble fingers did all this in his elaboration of the enchanting raga Andholika. Unless one is gifted with extraordinary musical imagination he cannot do justice to it.
  ...*Statesman, New Delhi, August 1986*
- His 1½ foot stringed contraption works wonders, be it an elongated gamaka or a breathtaking bravura passage.
  ...*Subbudu, Indian Express, Madras, December 1986*
- It speaks volumes about the child prodigy's mastery over the western instrument that a packed hall sat spellbound for nearly four hours both days, the only interruption was the intermittant applause.
  ...*Oman Daily Observer, November 1984*
- His Todi soaked the audience in the best classical vintage ...*Indian Express, New Delhi Sept. 85*
- "He's Fantastic" — *Don Cherry, Jazz Trumpeter,* "That Kid is Great" — *John Scofield, Guitarist, Miles Davis Band,* "His virtuousity over the little instrument set the large auditorium humming with pleasure" — *Chander Uday Singh & Yusuf Gandhi — Berlin Jazz Festival, December 1983*
- "He moved me so much" — *Sonal Mansingh, Dancer*; "Srinivas is a very good instrumentalist" — *Dr. M. Balamurali Krishna, Vocalist*; "There's no denying fact that Srinivas is a born prodigy" — *S. Balachander, Veena Vidwan*; "The incredible wizard is creating history by transforming the mandolin into a vehicle of vivid and colorful carnatic classicism" — *N.M. Narayanan, Music Critic*

**THIS U.S.A./CANADA TOUR IS SPONSORED BY TELUGU FINE ARTS SOCIETY, INC.**

---

**IN COOPERATION WITH THE CARNATIC MUSIC ASSOCIATION OF NORTH AMERICA**

# A GRAND MANDOLIN CONCERT BY MASTER U. SRINIVAS

## Sunday, April 19, 1987, at 5:30 P.M. at Hickman Hall 138, Douglass Campus, Rutgers University, George Street, New Brunswick, New Jersey, U.S.A.



**A. Kanyakumari**



**S.V. Raja Rao**

South Indian classical *carnatic music* dates back to the 15th century. It is based upon an enormous number of fully composed songs interwoven with religious connotations. It has a very highly developed theory with *Tala* (Rhythm) and *Raga* (Melody) systems. A *raga* is based on a scale of five, six or seven notes. Its characteristics include melodic ornamentations of certain notes (*Gamakas*), inclusion of microtones (*Srutis*), certain characteristic phrases and the existence of certain important notes over others. All of these make the *raga* recognizable. Each musician tries to elaborate the *raga* according to his capacity but always staying within the notes applied to the *raga*. The *Tala* is a rhythmic cycle of a certain number of beats which acts as a metrical framework for musical compositions and rhythmical improvisations. The Tala itself is a recurring rhythmic pattern against which the melodic and rhythmic instruments play. The rhythmic cycle is usually kept with different hand gestures such as clapping, counting and waving. The listener enjoys the music by anticipating the variations in the *gamakas* by the performer and expecting how the performer handles the intricate details of different *ragas*.

The carnatic violin is traditionally held with the scroll placed on the artist's ankle and the back of the violin resting on the left shoulder and collar bone or chest thus enabling the performer an unencumbered left hand with which to play gamakas. Tuning of the instrument is as follows: Tonic, Dominant, Tonic (Octave higher) and Dominant (Octave higher) from the fourth to the first string respectively, the Tonic being variable.

The mridangam is the main percussion instrument. It has two leather heads one at each end. The right head is tuned to the Tonic. The left head is the base.

The tambura is an unfretted drone instrument which is played throughout the concert, providing the basic pitch. It has four to six strings which are plucked with fingers.

Rights of Admission Reserved.

**DIRECTIONS:** **NJTP** to Exit 9 to Rte. 18 North — **GSP** South to Rte. 1 South to Rte. 18 North — Rte. 1 to Rte. 18 North — Rte. 287 North to Rte. 1 South to Rte. 18 North.

**Rte. 18 North** after passing Paulus Boulevard take the George Street Exit — At Light make right into the parking lot of Hickman Halls.

**On 287 South** Take the exit for Route 18 South. — After passing Hyatt Regency Hotel on right in New Brunswick make a right at the next light onto Commercial Avenue — At next light make a left onto George Street — At 2nd Light make a jughandle left into the parking lot of Hickman Halls.

**For Further Information:** Dr. K.V. Rao (718) 886-4647, Dr. Rama K. Jonnada (201) 267-1764,
Dr. Raja Rao Bandaru (201) 821-4268, Dr. K. Raghunath (201) 463-0876
Mr. Ram Ammanamanchi (718) 565-7543, Ms. Nirmala Akkapeddi (201) 267-7424,
Mr. C.S. Sastry (201) 390-4037, Mr. Sankara Rao Polepalli (201) 264-7422,
Ms. Mangala Gouri Manikonda (201) 297-7422, Ms. Vijayalakshmi Chimmiri (718) 445-6098.

**This Program is arranged in association with the ASSOCIATION OF INDIANS AT RUTGERS**

********************************************************

TOUR PROGRAM OF "MANDOLIN" U. SRINIVAS, R. SUBBARAJU, A. KANYAKUMARI, S.V. RAJA RAO AND U. SATHYANARAYANA

********************************************************

| | | | | | |
|---|---|---|---|---|---|
| | 4/02 - 4/17 | | Canadian Tour | Mr. Venkataraman | (416) 467-1553 |
| 1. | 4/18 | Sat | Cleveland, OH | Dr. Sundaram | (216) 283-5162 |
| 2. | 4/19 | Sun | New Brunswick, NJ | Dr. R.K. Jonnada | (201) 267-1764 |
| 3. | 4/22 | Wed | Madison, WI | Mr. Swaminathan | (608) 233-0249 |
| 4. | 4/24 | Fri | Hartford, CT | Dr. Hema Chalam | (203) 272-1095 |
| 5. | 4/25 | Sat | Pittsburgh, PA | Mr. Hanumantha Rao | (412) 856-5661 |
| 6. | 4/26 | Sun | St. Louis, MO | Mr. Sharad Sathe | (314) 227-0445 |
| 7. | 5/1 | Fri | Salt Lake City, UT | Mr. Adusumilli | (801) 363-8302 |
| 8. | 5/2 | Sat | Memphis, TN | Dr. Prasad Duggirala | (901) 755-1274 |
| 9. | 5/3 | Sun | Tampa, FL | Dr. A.V.N. Rao | (813) 961-8733 |
| 10. | 5/8 | Fri | New Orleans, LA | Dr. R.K. Murthy | (504) 486-7656 |
| 11. | 5/9 | Sat | Houston, TX | Dr. Janardhana Reddy | (713) 488-6367 |
| 12. | 5/10 | Sun | San Francisco, CA | Mr. D.V. Sastry | (415) 992-1414 |
| 13. | 5/15 | Fri | Phoenix, AZ | Ms. Asha Gopal | (602) 992-5444 |
| 14. | 5/16 | Sat | Indianapolis, IN | Mr. Narayan Ojha | (317) 291-7264 |
| 15. | 5/17 | Sun | Los Angeles, CA | Mr. Anantha Reddy | (714) 552-6956 |
| 16. | 5/22 | Fri | Milwaukee, WI | Mr. Deshpande | (414) 228-1157 |
| 17. | 5/23 | Sat | Dallas, TX | Dr. V. Janardhana Reddy | (817) 325-6677 |
| 18. | 5/24 | Sun | Atlanta, GA | Mr. Krishna Akella | (404) 433-9308 |
| 19. | 5/29 | Fri | Denver, CO | Mr. Chalapathi Rao | (303) 593-8993 |
| 20. | 5/30 | Sat | Minneapolis, MN | Mr. Arun Kumar | (612) 483-3647 |
| 21. | 5/31 | Sun | Chicago, IL | Ms. Rani S. Reddy | (312) 627-0512 |
| 22. | 6/5 | Fri | Boston, MA | Dr. Meka Venkat Rao | (617) 862-6776 |
| 23. | 6/6 | Sat | Washington, DC | Mr. Sarma Tallapragada | (301) 972-3505 |
| 24. | 6/7 | Sun | Queens, NY | Mr. Venkaiah Dama | (718) 762-7173 |
| 25. | 6/12 | Fri | New York, NY | Dr. K.V. Rao | (718) 886-4647 |
| 26. | 6/13 | Sat | Poughkeepsie, NY | Dr. A. Nagarajan | (914) 297-4470 |
| 27. | 6/14 | Sun | Philadelphia, PA | Mr. T.N. Bala | (215) 446-2240 |

For more details: Please contact: Dr. K.V. Rao (718) 886-4647, Dr. R.K. Jonnada (201) 267-1764, Dr. Raja Rao Bandaru (201) 821-4268, Dr. Kidambi Raghunathan (201) 463-0876.

ప్రఖ్యాత మాండొలిన్ విద్వాంసుడు చి. ఉప్పలపు శ్రీనివాస్, రాజ్యలక్ష్మి ఫౌండేషన్ వారి బహుమానం పొందిన సందర్భముగా, తెలుగు కళాసమితి తరఫున ఉత్తర అమెరికా పర్యటన చేస్తున్నారు. ఈ సందర్భములోనే చి. శ్రీనివాస్ కే.వి.రావ్ - జ్యోతి రావ్ బహుమతులను గ్రహిస్తున్నారు. అందరూ విచ్చేసి ఈ కార్యక్రమములను జయప్రదము చేయండి


## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

WE CARRY:

* GROCERIES
* SAREES
* SMALL ELECTRICAL 110/220 VOLTS APPLIANCES
* JEWELERY & 24 KT. GOLD

VIDEO RENTALS IN HINDI, TAMIL, TELUGU, KANNADA, MALAYALAM, PUNJABI AND BENGALI MOVIES AT ATTRACTIVE RATES.

WE HAVE THE LATEST MOVIES.

STORE HOURS: WEEKDAYS 5-8 P.M. SAT. 12-6 P.M. SUN. 12-5 P.M

(201) 227-3564



## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

## R. V. YERRAMILLI, M.D.

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSWICK
NJ 08901
(201) 246-7171

3542 STATE HWY. 27
KENDAL PARK
NJ 08824
(201) 297-1707

WEEKEND AND EVENING HOURS AVAILABLE



CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372

* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

మొటికలు విరుగుతుంది. అయినా ఎక్కువగా హీటరు వాడటం మంచిది కాదు ఆరోగ్యానికి, బ్లడ్ ప్రెషరు వున్నవాళ్ళకి మరీనూ." అంది ఎంతో అనుభవమున్న వారికి మల్లే... "చాలా తెలుసే నైస్నే నీకు, ఇంకేం మెడిసను చదువుకుని బాగా సంపాదించుకోవచ్చు." "అదొక్కటే తక్కువైంది. మొన్నటి వారంతో ముప్పైఏళ్ళు తూంటే సంతానంకోసం సంఘం పోయిందిట. వున్న డాక్టర్లందరూ ఉద్యోగాలు లేక పూర్వెంబడి పోతూంటే.. వాళ్ళకు తోడా నేను!" అన్న భార్య మాటలకు ఫుల్‌స్టాపు పెట్టించి, "చాల్లే. కబుర్లు సాయంకాలం దాకా? నీ నాథుడైన ఈ జగన్నాథుడికి ఓ కప్పు కాఫీ పొట్టలో పోయించు. నా దారి నేను పోతాను." అన్నారు.

జగన్నాథంగారు అలా వెళ్ళగానే, అప్పటిదాకా సమయం కోసం కాచుకుని వున్న లలితమ్మ మొదటి సంతానము శంకర్ అమ్మ దగ్గరకు వచ్చాడు ఏదో అడగాలని. శంకర్ ఆ సంవత్సరమే కాలేజీలో చేరాడు. తన స్నేహితులకుమల్లే తను కూడా పార్టీలకు, ఫంక్షన్లకూ తిరుగుతూ, సరదాలకు సరిపడ్డ డబ్బులు వుంచుకోవాలనే సహజమైన కోరిక శంకర్ కూ వుంది. శంకర్ స్నేహితులు ఖరీదైన కార్లలో హుషారుగా తిరుగుతూ కాలేజీ జీవితాన్ని ఎంజాయ్ చేస్తూంటే, తన కొడుకుకు అందరి మల్లే అంత ఖరీదు పెట్టలేకపోయినా కనీసం, అడిగినప్పుడు అవసరాలకు డబ్బు యిచ్చి, శంకర్ నిరుత్సాహపడకుండా వుండాలని కొడుకు సరదాలు తీరుస్తుండేది తల్లి మమకారంతో.

లలితమ్మ శివ భక్తురాలు గనుక, పిల్లలకు దైవ సంబంధమైన కథలూ, కారుణ్యాలూ సమయం దొరికినప్పుడల్లా బోధపరుస్తుండేది. ఆధునిక జగత్తులో అలముకున్న విషయాలు వంటపట్టించుకున్న శంకర్ కు అమ్మ చెప్పే కథలకూ, కబుర్లకూ వుండే విలువ తెలిసేది కాదు. అమ్మను అఫెండు చేయడం యిష్టంలేక వింటూ వుండేవాడు. కొద్దిరోజులలోనే ఊహించకుండానే శంకర్ సావాసదోషములకు, చెడు అలవాట్లకూ బానిసయిపోయాడు. తాగడం, తిరగడం అలవాట్లయ్యాయి.

ఆ రోజు కూడా ప్రతి శనివారం మల్లేనే శంకర్ స్నేహితులతో కలిసి జనసంచారము తక్కువగా వున్న చోటులో మజా చేసుకుంటున్నారు. అప్పటికి అర్ధరాత్రయ్యింది. దగ్గరలో గస్తీ తిరుగుతున్న పోలీసువారు లైటు ఫ్లాషర్లు వేసుకుంటూ ఆ చోటుకే వస్తూ కనిపించింది శంకర్ కూ, అతని స్నేహితులకూ. వెంటనే నలుగురూ నాలుగువైపులకూ పరుగెత్తారు. శంకర్ దగ్గరలోనే వున్న శివాలయములోనికి దూరాడు. పోలీసులు వదలకుండా కొందర్ని పట్టుకున్నారు. శివాలయంలో భక్తులందరూ భజనలు చేస్తూ శివరాత్రి జాగరణ చేస్తూవున్నారు. ఆ సందడిలో శంకర్ నిమ్మళంగా అందరినీ తప్పించుకుని శివలింగము దగ్గరలో చోటు చేసుకుని, ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని కూర్చున్నాడు. భక్తులందరూ తన్మయత్వంలో కలసిపోయివున్నారు. దేముడి దగ్గర కూర్చుని వున్న శంకర్ బుద్ధిమటుకు మారలేదు. శివలింగముదగ్గర పడేసి వున్న డబ్బును చూశాక వూరికే వదిలి వెయ్యాలనిపించలేదు. ఆ డబ్బంతా తీసుకుంటే మరునాటికి పనికివస్తుందనిపించింది. అక్కడ చీకటిగా వున్నందువల్ల, బాగా కనిపించేందుకని అక్కడ వున్న వత్తులను కొన్నిటిని తీసుకొని వెలుగుతున్న దీపపు సెమ్మెలో పెట్టి వెలిగించాడు శంకర్. అప్పుడే శివాలయము వెలుపల పోలీసువారు ఆగిన చప్పుడు వినిపించగానే తను యిక్కడ దాక్కున్నవిషయం పోలీసులకు తెలిసిపోయిందనుకుని, భయపడుతూ, లలితమ్మ నేర్పించిన "శివ శివ యనరాదా.. భవ భయ బాధల నణచుకోరాదా!" అన్న త్యాగరాజ కీర్తన పాడుతూ చెప్పిన తల్లి మాటలు గుర్తుకువచ్చి శంకర్ కళ్ళుమూసుకుని "శివ, శివ" యని ఆపకుండా అనుకుంటూ నిజమైన భక్తితో శివుణ్ణి ప్రార్థిస్తూ వుండిపోయాడు. భక్తుల లోనుండి ఒకరు బయటకు వెళ్ళి "ఈ చోట మీరు పట్టుకోవలసిన వాళ్ళెవ్వరూ ఇక్కడవుండరు." అని హామీ యిచ్చి పోలీసులను పంపించివేశారు. శంకర్ కు తెలియకుండానే తెల్లవారిపోయినది.

శివాలయము లోని వారందరూ ఎవరిదారిన వారు వెళ్ళసాగారు. ఆ శివుడే తనను పోలీసులనుండి కాపాడాడన్న గాఢ నమ్మకం కలిగి, శంకర్ తన దగ్గర వున్న మిగిలిన డబ్బులన్నీ కూడా దేముడి దగ్గర పెట్టేసి, శివుడాజ్ఞ లేనిదే చీమ కూడా కుట్టదు అన్న అమ్మ చెప్పే మాటలను తలచుకుంటూ యింటికి చేరాడు. యింటిదగ్గర, లలితమ్మ, జగన్నాథం గారలు శంకర్ రాలేదన్న ఆదుర్దాతో రాత్రంతా జాగరణ చేశారు. శంకర్ అమ్మను చూసిన వెంటనే అమాంతం కౌగలించుకుని, క్షమాపణ వేడుకుని, ఆ రోజునుండి చెడు అలవాట్లన్ని మానేసి, అమ్మ చెప్పిన మాటలకు అర్థం తెలుసుకుని బుద్ధిగా చదువుకోసాగాడు. లలితమ్మ అంతా తెలుసుకుని "ఎన్ని చేసినా, చివరకు శివరాత్రి జాగరణ నాకు దక్కకుండా, నీకు దక్కినదిరా, శంకర్" అంటూ తల నిమిరింది తల్లి లలితమ్మ...................

చుట్టంగా వచ్చిన సుబ్బారావుని ప్రొద్దున్నే వెంకటరావు యిలా పలకరించాడు—

"మీకు రాత్రి సుఖంగా నిద్రపట్టిందనుకుంటాను?"

"సుఖమా? నిద్రా? అయ్యో! రాత్రి ఒక్క క్షణం కూడా కళ్ళు మూసుకుంటే ఒట్టు."

"అయితే తప్పంతా మీదే. నిద్ర పోవాలంటే కళ్ళు మూసుకోవాలికదా!"

●

ఓ డాక్టరుగారు తన మిత్రునితో "నేనెవరి యింటికైనా విజిట్ చేస్తే నలభై రూపాయలు తీసుకుంటాను. రోగి నా డిస్పెన్సరీకే వచ్చి పరీక్ష చేయించుకుంటే ముప్పై రూపాయలు ఫీజు తీసుకుంటాను. ఎవరైనా నన్ను ఫోన్‌లో కన్సల్టు చేస్తే పది రూపాయల బిల్లు పంపిస్తాను" అన్నాడు.

మిత్రునికి ఒళ్ళు మండింది. "ఇంతకీ నీ డిస్పెన్సరీ ముందుగా పోతూ నిన్ను పలకరించే వాళ్ళ దగ్గర ఎంత ఫీజు తీసుకుంటావో చెప్పనేలేదు" అన్నాడు.

డాక్టర్‌గారికి మాట రాలేదు.

—వాసాల వరపయ్య, కరీంనగర్

## రెంబ్రాంట్

బుగ్గల మీదా. భుజాల మీదా
మెళ్ళో ఆభరణాల మీదా
వస్త్రాల జరీ అంచుల మీదా
గెంతే బంగారు కాంతిని
కాన్వాసుపై పట్టటం ఎలా?

ముందు చీకటిని ఆహ్వానించు.
బాగా బలిసిన చీకటి.
దాని చర్మం మీద
కత్తితో గాట్లు పెట్టు.
కనికరించక.

ఆ గాయాల్లోంచి
బంగారు రంగు రక్తం ఉబికి
బుగ్గల కిందా, భుజాల కిందా
మెళ్ళో ఆభరణాల కిందా
వస్త్రాల జరీ అంచుల కిందా
ఘనీభవిస్తుంది.

—ఇస్మాయిల్


# Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

SERVING CENTRAL NEW JERESEY

**KIND OF A STORE
YOU HAVE BEEN WAITING FOR
WHERE QUALITY COSTS LESS**

§§§§§ **SPECIAL SALES** §§§§§

is going on
Save upto 40%

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
(201) 283-4768

¶ Exit 131 off Garden State Parkway
- Take left at the exit. Then
Sharp left - Right at next light.

## MATRIMONIAL

**F12 & M13.** Brother invites correspndence from well accomplished brahmin bachelors for his sister, 21 yrs. 5'4", B.Sc., B.Lib.Sc. Very well accomplished in Bharatanatyam and classical music, very good looking and fair, Well versed in Telugu, Kannada, Tamil. Vaishnavite family: He also invites correspondence from very good brides: He is B.Tech (IIT/M), M.S. (Cornell), M.S.(Comp.Sc.), CAD/CAM Engineer since 4½years. Age 28 yrs. 5'11", Immigrant. Vaishnavite family. Please call Dr. Raghunath (201) 463-0876.

**TFAS MATRIMONIAL SERVICE POLICY.**

1. Free for members' immediate family including brothers & sisters upto 3 times. Additional inserts $10 per insert.
2. Non-members at $10 per insert.
3. We encourage you to become life-members.
4. All correspondence will be kept confidential.

**The above donations are used to defray the costs of publishing and phone calls, if any. Your cooperation is requested. Good Luck!!!**

**M14 & M15.** For well qualified sisters, 24 and 30 years in India. From well qualified Brahmin gentlemen (South India). Call or correspond P.C., 13310, Maham Road, Apt #1103, Dallas, Texas 75240: Tel: (214) 437-0324.


Live the good life.
THE EQUITABLE
Financial Services
The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM

(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IR New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE





**Dama Venkaiah**
**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**
**718/762-7173**

Northwestern Mutual Life
The Quiet Company

If you are not happy with your current I.R.A., Keough T.D.A and other retirement investments performances or for new accounts read further and direct your inquiries to me. While no one can accurately predict the future, past performance may be a guide.

The return on NML variable annuity contracts during 1986 was generally very good. Using the current series of Account B contracts as an example, the increase in the accumulation unit values was as follows:

ONE FUND PERFORMANCE

| | ACCOUNT B | |
|---|---|---|
| | 12/31/85 thru 12/31/86 | 12/31/81 thru 12/31/86 |
| Stock Division | 18.52% | 14.79% |
| Bond Division | 16.49% | 17.27% |
| Money Market Division | 5.11% | 7.81% |
| Multiple Investment Division | 17.23% | 15.20% |

ఉషశ్రీ చెప్పిన

# శ్రీ సుందరకాండము



పుస్తక ప్రచురణ: శ్రీ పి.వి. రమణయ్య రాజా, రాజాలక్ష్మి ఫౌండేషన్, మదరాసు.

శ్రీ సుందర కాండ పారాయణము చేస్తే మనస్సుకు, శరీరానికి కూడా మంచిది అని పెద్దలు చెప్పేవారు. ఏ విధంగా మంచి చేస్తుందో అని ఆలోచించడానికి అడగడానికి కూడా సమయము లేక పోయేది ఆ రోజుల్లో. ఉషశ్రీ చక్కని తెలుగు భాషలో వ్రాసిన ఈ చిన్ని పుస్తకం ఎంతో బాగుంది. ఈ భావన అందరితో పంచుకోవడం మంచిదని పించి తెలుగు జ్యోతిలో ప్రతి నెలా ప్రచురించేందుకు నిశ్చయించాం. అర్థం చెప్పిన ఉషశ్రీ గారికి, పుస్తకం ప్రచురించిన శ్రీ రాజా గారికి నమస్కారములు చెప్పుకుంటూ, అందరికీ శుభం కలుగగలదనే ఆశతో ... కి.ర.

## -2- మైనాకం

ఇక్ష్వాకు వంశ ప్రభువులైన సగరులవల్ల ప్రభవించి, ప్రవృద్ధి పొందిన సముద్రుడు రామకార్యార్థియై వెడుతున్న హనుమంతునికి సాయపడాలనే సంకల్పంతో, తనలో మునిగివున్న హిరణ్యనాభ మైనాకుని పిలిచి:

పర్వత పుత్రా! పాతాళవాసులయిన రాక్షసులు పైకి రాకుండా దేవేంద్రుడు నిన్నిక్కడ వుంచాడు. ఇంతవరకూ ఆ మహత్కార్యం నిర్వహిస్తున్నావు. ఇప్పుడు కామరూపంతో పైకి వచ్చి, హనుమంతునికి విశ్రాంతి యిచ్చి నీ కృతజ్ఞత చూపుకో. రావణుడు మోసగించి తీసుకు వెళ్ళిన జానకీదేవిని అన్వేషించడానికి నూరుయోజనాల సముద్రం దాటుతూన్న మారుతికి విశ్రాంతి యిచ్చి జన్మ చరితార్థం చేసుకో, అనవిని మైనాకుడు మబ్బుల గుంపునుండి దూసుకువచ్చే సూర్యభగవానుని వలె సాగర గర్భంనుండి గిరిశిఖరం పైకెత్తాడు.

కాగి కాగి కరిగిన బంగారు కాంతులతోడి శిఖరాలతో పైకి వచ్చిన మైనాకగిరి కాంతులు నీలాకాశంలో పసిడి కాంతు లీనుతున్నాయి.

చూస్తున్నాడుహనుమంతుడు, రాక్షసుడెవడో తనకు అడ్డువస్తున్నాడని తీవ్రవేగంతో దాన్ని ఢీకొన్నాడు.

మైనాకుడు: వానరోత్తమా! అనితర సాధ్యమయిన ఈ విశాల సాగర లంఘన దీక్షతో అలసట లేకుండా కొంతసేపు యిక్కడ విశ్రమించు. రామకార్యం మీద వెడుతున్న నీకు సేవచెయ్యాలని వచ్చాను.

రామచంద్రుని పితామహులయిన సగరుల వల్ల ప్రభవించిన ఈ సాగరుడు నన్ను పంపాడు. కృతజ్ఞత తెలపడం ప్రాణికోటికి సహజ ధర్మం. ఉపకారానికి ప్రత్యుపకారం జరపడం సజ్జన లక్షణం.

ఈ సానువులమీద రుచికరమైన కందమూల ఫలాలున్నాయి. ఆరగించి, విశ్రాంతి తీసుకుని ప్రయాణం సాగించు.

దేవతలలో ప్రముఖుడైన వాయుదేవుని కుమారుడవు, ఆయనకంటే వేగంగా పయనించే శక్తి కలవాడవు.

నీకు చేసే అతిథి మర్యాదలు వాయుదేవునికే అందుతాయి. నిన్ను తృప్తిపరిచి నా కృతజ్ఞతా భారం తగ్గించుకుంటాను!

కృతయుగం నాటి మాట:—

ఆ కాలంలో పర్వతాలకు రెక్కలుండేవి. అవి వాయువేగంతో గరుత్మంతునివలె గగన సంచారం చేస్తూండేవి. ఆ రోజులలో ప్రజలందరూ ఆ పర్వతాలు ఏ జనపదంలో వ్రాలి సర్వనాశనం చేస్తాయో అని ప్రాణాలు గుప్పిట పట్టుకు బ్రతికేవారు. అది చూసి దేవేంద్రుడు లోక కళ్యాణ కాంక్షతో వజ్రాయుధం విడిచి వీటి రెక్కలు నరికేశాడు.

ఆ వజ్రఘాతం తగలకుండా వాయుదేవుడు నన్ను ఈ సాగర గర్భానికి తీసుకు వచ్చాడు. ఇప్పటికీ నా రెక్కలు అలానే వున్నాయి. నాడు మీ తండ్రి చేసిన ఉపకారానికి ప్రత్యుపకారం చేస్తున్నాను. నా ఆతిధ్యం స్వీకరించి అనుగ్రహించు, అన్నాడు.

మారుతి: మైనకా! చాలా సంతోషం. నీ ఆదరం స్వాగత వచనాలు నాకెంతో తృప్తి కలిగించాయి; నేను క్షణం ఆగడానికి అవకాశం లేదు. సూర్యుడు అస్తాద్రికి చేరకుండా నేను లంకలో కాలు పెట్టాలి. కార్యదీక్షలో ఈ సత్కారాలు పనికిరావు, అని తన చేతితో గిరి శిఖరాన్ని స్పృశించి ముందుకు సాగాడు.

సాగర, మైనాకులు హనుమంతుని ఆశీర్వదించారు. అంబర వీధినుండి దేవేంద్రుడు మైనాకుని అభినందించాడు.


# OUR COMPLIMENTS

# TO

# B & A SECURITIES CORPORATION

**...For a job well done...**

We appreciate their acumen in Private Placement Real Estate investments and maintaining highest standards of professionalism.

**B & A Securities Corporation**
**477 E. Butterfield Road, Suite 401**
**Lombard, Illinois 60148**

**Chinna B. Boddipalli, President**

**In Illinois: 312-964-2255**
**Toll Free: 800-323-6368**

Balcor

An American Express Company

AMERICAN EXPRESS

హనుమంతుడు మరింత పైకెగిరి వాయుమార్గాన్ని అతిక్రమించి వినిర్మల వినీలాంబర వీథిలో సాగుతున్నాడు.

భూయ శ్చోర్ధ్వగతిం ప్రాప్య
గిరిం త మవలోకయన్
వాయుసూను ర్నిరాలంబే
జగామ విమలేంబరే॥

రోదసిలో విహరించే సిద్ధ, సాధ్య, దేవతాగణాలూ, మహర్షి సంఘాలూ హనుమంతుని శక్తిని అభినందించి, ఈ వాయునందనుని ధీశక్తిని పరీక్షించాలనే ఊహతో నాగమాత సురసను పిలిచి—

ఈ ఆంజనా నందనుడు సాహస బల పరాక్రమాలలో అద్వితీయుడు. దానికి తగిన ఉపాయశక్తి వున్నదో లేదో పరీక్షించు.

అనగా సురస భీకర రాక్షసాకారంతో బయలుదేరి, క్షణాల వ్యవధిలో హనుమంతునికి అడ్డుగా సాగి—

అబ్బాయీ! చాలా ఆకలిగా ఉంది. హాయిగా నిన్ను ఆరగించి, ఈ క్షుద్బాధ తీర్చుకుంటాను. శ్రమ పడకుండా నా వదన గహ్వరంలో ప్రవేశించు, అని అట్టహాసం చేసింది.

హనుమంతుడు వినయంగా నమస్కరించి—

అమ్మా! దశరథ రాజనందనుడైన రామభద్రుడు భార్య సీతతో, సోదరుడు లక్ష్మణునితో దండకారణ్యంలో తిరుగుతూండగా, రావణ రాక్షసుడు మోసం చేసి ఆయన భార్యను అపహరించాడు. సాధు జన రక్షణలో వున్న ఆయన మీద ద్వేషంతో రాక్షసులింతటి దారుణానికి దిగారు. ఆ ఇల్లాలిని అన్వేషించి క్షణాలలో తిరిగివచ్చి నీ ఉదరంలో ప్రవేశిస్తాను, నన్ను నమ్ము.

ఈ భువనంలో నన్ను అతిక్రమించి కదలగల ప్రాణి లేదు. ఎక్కువగా మాట్లాడక మర్యాదగా నా నోట్లో ప్రవేశించు, అంది.

అమ్మా, నా విశాల దేహానికి సరిపడే నోరు తెరు, అన్నాడు.

సురస వదన గహ్వరం పెంచింది. హనుమంతుడు అంగుష్ఠమాత్ర దేహుడై లిప్తకాలంలో ఆమె ఉదరంలో ప్రవేశించి, బైటపడి,

దాక్షాయణీ! నీ మాట చెల్లించాను. నాకు సెలవా! అన్నాడు.

సురస సంతోషించి—వానరోత్తమా! సంతోషం. అనాయాసంగా, కార్యసాధకుడవై రామభద్రునికి సంతోషం కలిగించు. సుఖంగా పోయిరా, అని అదృశ్యమయింది.

సాగుతున్నాడు హనుమంతుడు.

చంద్ర సూర్య పథంలో వెడుతున్న హనుమంతుని చూసి విద్యాధర బృందాలు సంతోషిస్తున్నాయి.

సాగుతూన్న హనుమంతుని గమనవేగం ఒక్కసారిగా స్తంభించింది. తన వేగాన్ని నిరోధించిన వారెవరా అని పరిశీలించి క్రిందికి చూపులు నిగుడించాడు. సాగరంలో ఛాయాగ్రాహిణి సింహిక కనిపించింది. విశాలంగా నోరు తెరిచి పైకి లేచిన సింహికను చూడగానే సుగ్రీవుడు చెప్పిన ఛాయాగ్రహం గుర్తుకొచ్చింది.

తక్షణం తన దేహాన్ని వానకాలపు మబ్బులా విశాలం చేశాడు. సింహిక నోరు మరింత పెంచి నీడను పట్టి లాగుతున్నది. బాగా విప్పారిన దాని వదనం నుండి లోపలి అవయవాలను చూసి, అత్యంత తీవ్ర వేగంతో దిగుతూ శరీరాన్ని సంకోచింపజేసి, దాని నోట్లోంచి కడుపులోకి వెడుతూనే నిశితమైన గోళ్ళు గుచ్చి మర్మస్థానాలు ఛేదించి, అదే ఊపులో పైకి లేచి, సాగించాడు ప్రయాణం.

సముద్ర కెరటాలలో సింహిక తేలిపోతుంటే చూసిన సిద్ధ, సాధ్య, విద్యాధర గణాలు హనుమంతుని బలాన్నీ, ధీశక్తినీ ప్రశంసించాయి.

సాగి సాగి సాగర మధ్యంలో వున్న లంకా నగర సరిహద్దులలోని కొండమీద కాలు పెట్టాడు.

కొండ మీద నిలబడి అక్కడి వనాలు చూస్తూ, సముద్రంలో పడుతున్న నదుల ముఖద్వారాలు తిలకించి,

ఈ విశాల దేహంతో లంకలో తిరిగితే రాక్షసులు శంకించగలరు. అది నా ప్రయత్నాన్ని విఫలం చేస్తుంది, అని ఆలోచించి శరీరాన్ని చిన్నదిగా చేశాడు.

బలిచక్రవర్తి సన్నిధానంలో వామన రూపుడైన మహావిష్ణువు వలె వున్నాడు. కొండమీద విహరిస్తూ లంకను చూశాడు. అది దేవేంద్రుని అమరావతిలా వున్నది.

యోజనానాం శతం శ్రీమాం
స్తీర్త్వా ప్యుత్తమ విక్రమః
అనిశ్శ్వసన్ కపి స్తత్ర
న గ్లాని మధి గచ్ఛతి॥

నూరు యోజనాల సముద్రాన్ని లంఘించి లంకా నగరం ఉత్తర దిక్కులో వున్న త్రికూట పర్వతం మీద అనాయాసంగా కాలుపెట్టి అటూ యిటూ తిరుగుతున్నాడు.

అంత దూరం లంఘించినా శ్రమ అనిపించలేదు. ఒక్క నిట్టూర్పు కూడా విడవలేదు. ఆ కొండ మీద విహరిస్తుంటే అక్కడి చెట్లనుంచి రాలిన పూలు నిండిన దేహంతో విచిత్రంగా వున్నాడు.

నూరు యోజనాలు కాదు సహస్ర యోజనాలయినా అవలీలగా దాటగలను అనుకున్నాడు. చుట్టూ పచ్చని బయళ్ళు, వికసించి వాసన లీనుతూన్న కుసుమాలతో ఊగుతున్న లతలు, లతలు ఆలింగనం చేసుకున్న తరు సంతతులు, ఒక్కోచోట చెట్లు దట్టమై అది వృక్ష గిరిలా భాసిస్తున్నది.

ఆకాశంలోకి తలలు పెరిగిన దేవదారు వృక్షాలు, ఎర్రని పూలు నిండిన కొండ గోగుమొక్కలు, గుత్తులుగా పండిన పళ్ళ గెలలతో ఖర్జూరాలు, కరవీర, కుంకుమ, దేవకాంచనాలు, ఏడాకుల అరటి తోటలు, విరగబూసిన వావిలి, పేగిన వృక్షాలు....

తిరుగుతున్నాడు గిరిచుట్టూ—

అక్కడక్కడ దిగుడు బావులు, విశాల సరోవరాలు, వాటి నిండా కలువలు, కమలాలు, కలహంసల విహారాలు. అన్నిటినీ చూస్తూ ముందుకు నడుస్తున్నాడు.

లంకా నగరం చుట్టూ లోతైన కందకం, కందకంలో పూల తోరణాలు. కోటచుట్టూ కందకాన్ని ఆనుకుని తాప ఎత్తున రాతితో కట్టిన గోడ.

కోట గోడల మీద భీకరాకారులైన రాక్షసులు కనురెప్ప వేయకుండా శూలపాణులై కావలా.

కోట నిండా వందల బురుజులు.

బురుజులపై రంగురంగుల పతాకాలు గాలికి ఎగురుతున్నాయి.

నగరంలో భవనాలు.

శరత్కాల మేఘాలవలె తెల్లని భవనాలు, సౌధాలు.

త్రికూట గిరి శిఖరం మీద విశ్వకర్మ నిర్మించాడు లంకా నగరాన్ని. అది గాలిలో తేలుతున్నట్టుంది.

ప్రాకారమే కటిభాగంగా, కందకాలలోని స్వచ్ఛ జలాలే ధౌత చీనాంబరంగా, కోట గోడలమీద పేర్చిన శూలాద్యాయుధాలు కేశ పాశంగా, బురుజులు భుజకీర్తులుగా గోచరించేటట్లు మహా శిల్పి విశ్వకర్మ మనస్సుతోనే దాని నవతరింపజేశాడు. ఒకనాడు అది కుబేరుని రాజధాని. దానిని రావణుడు తన బలంతో ఆక్రమించాడు. నగరం చుట్టూ కవవాలాలతో, శూలాలతో రాక్షస వీరులు కావలాగా తిరుగుతూ వుంటే


## Professional Quality Transfer of VIDEO TAPE through

# DIGITAL SYSTEM

(From PAL (for India/Pakistan) to NTSC (for U.S./Canada) or NTSC to PAL)

FREE PICK-UP and FREE DELIVERY DOOR-TO-DOOR ANYWHERE IN THE U.S./CANADA AT NO EXTRA CHARGE.

Transfer done at very competitive rates.

NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




**Ask for Sam**

## R.K. VIDEO DUB INC.

**60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377**

**CALL TOLL FREE 1-800-851-8514** (Outside N.Y. State)

**IN N.Y. STATE, CALL**

**(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757**

**IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181**

Ask for Rita or John

**IN FLORIDA, CALL (305) 372-9443**

## V R D  S Y S T E M S

CONSULTANTS

SPECIALIZES
IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

వారి వాడికోరలు నాలుకలు చాపిన కోడెత్రాచుల్లా కదులుతున్నాయి.

నగరాన్ని, నగర ప్రాకారాన్ని, రక్షణ విధానాన్ని చూసిన హనుమంతుడు—

ఈ లంకలో కాలుపెట్టడం ఏ ప్రాణికీ సాధ్యం కాదు. సాహసించి వచ్చినా దుర్భేద్యమైన ప్రాకారంతో అలరారే దీనిని స్వాధీనం చేసుకోవడం దేవ గణాలకూ అసాధ్యం.

ఈ రాక్షసులు బలపరాక్రమ సంపన్నులు కనుక వారి అహంకారం సామ మార్గాన లొంగనివ్వదు. నిఖిల భోగాలతో అలరారే వీరిని దానధర్మాలతో స్వాధీనం చేసుకోలేం. భేదోపాయం ఆలోచించవలసిన పనేలేదు. యుద్ధమే శరణ్యం.

అయితే యుద్ధం సాగించడానికి ఈ సముద్రాన్ని దాటి రావాలి. మా వానర వీరులలో ప్రభువు సుగ్రీవునితోపాటు యువరాజు అంగదుడు, సేనాపతి నీలుడు మాత్రమే సమర్థులు. మిగిలిన వారిని గురించి ఆలోచించవలసిన పని లేదు.

అలా ఊహల మీద ఊహలు సాగిస్తూ కొంతసేపు అటూ యిటూ తిరిగాడు.

ఇంతకీ జానకీదేవి జీవించి వున్నదో లేదో తెలీదే. ఆవిడను చూచిన తరువాయి మిగిలిన ఆలోచనలు సాగించాలి. ఇంత విశాలమైన దేహంతో లంకలో కాలుపెడితే రాక్షసులు అవలీలగా నన్ను కనిపెడతారు. వారి కంట బడకుండా అన్వేషణ సాగించాలి. దూత కృత్యానికి దిగినవాడు దేశ కాల పరిజ్ఞానంతో నడవాలి. లేదా స్వామి కార్యం నాశనం అవుతుంది. నా అంత వాడిని నేను అనుకున్నాడో వాడికి పూర్వాపరజ్ఞానం నశిస్తుంది. ఈ అహంకార అవలక్షణం లేనివాడే దూతగా రాణిస్తాడు. నేను రాక్షసరూపంతో తిరిగినా వీరు పసికట్టి తీరుతారు.

ఈ రావణ రాక్షసుని రక్షణ విధానాన్ని చూస్తుంటే వీరి కంటబడకుండా గాలికూడా కదలలే దనిపిస్తోంది.

ఈ దశలో నేను శరీరాన్ని బాగా చిన్నదిచేసి చీకటి పడిన తరువాయి పిల్లి పిల్లలా నగరం అంతా తిరుగుతాను. అనుకుంటూనే పిల్లిపిల్ల రూపం ధరించాడు. నెమ్మదిగా సాగుతున్నాడు. ఎదురుగా—

వెండి వెలుగులు - మేలిమి బంగారు కాంతులు - రత్న మాణిక్య శోభలు....

రజత, రత్న, సువర్ణ శోభలతో అలరారే భవన సముదాయాలు.

రంగు రంగుల కాంతులతో, నవరత్నాలు అల్లిన జాలరులతో గవాక్షలు.

మనసుకి అందని వైభవంతో అలరారుతోంది లంకా నగరం.

స ప్త భౌమాష్ట భౌమైశ్చ
సందదర్శ మహాపురీం
తలైః స్ఫాటిక సంకీర్ణైః
కార్తస్వర విభూషితైః॥
వైడూర్య మణి చిత్రైశ్చ
ముక్తా జాల విరాజితైః
తలైః శ్శుశుభిరే తాని
భవనాన్యత్ర రక్షసామ్॥

ఆ భవనాలు కొన్ని ఏడంతస్తులవి. కొన్ని ఎనిమిదంతస్తులవి. అన్నీ నయన మనోహరంగా వెలుగుతున్నాయి. భువన భవనంలో ఇటువంటి నగరం ఉండదు. దీన్ని చూడడం ఎంత అదృష్టం! అనుకుని సంతోషిస్తూనే లంకా నగర దర్శనానికా నేను వచ్చింది?

రామభద్రుని ధర్మపత్నిని దర్శించాలి!

ఈ మహానగరంలో ఎక్కడుంటుం దావిడ!

అని ఆలోచిస్తున్నాడు.

అంతలో చంద్రుడుదయించాడు. నెమ్మదిగా పైకి లేస్తున్నాడు. గోక్షీర కాంతులు—ధవళ శంఖ రోచులు—స్వచ్ఛ ధవళకాంతులు—సరోవరంలో విహరించే తెల్లని హంసలా ఉన్నాడు నీలాకాశంలో చంద్రుడు.

శంఖ ప్రభం క్షీర మృణాళ వర్ణం
ఉద్గచ్ఛమానం వ్యవభాసమానం
దదర్శ చంద్రం స కపిప్రవీరః
పోప్లూయమానం సరసీవ హంసమ్॥

ఇంకా వుంది.

198 RAJALAKSHMI AWARD WINNER DR. G.K. REDDY WILL BE VISITING U.S.A. SHORTLY ON BEHALF OF TFAS.

AMBASSADOR OF
THE UNITED STATES OF AMERICA
NEW DELHI

November 26, 1986

Dear Mr. Reddy:

I was delighted to hear that you have won the Raja Lakshmi Award for 1986. Please accept my warmest congratulations on this important achievement.

Your columns, always important and full of insight, are eagerly read by my staff and myself.

I am taking the liberty of sending you the enclosed book, Washington - Portrait of a City. I hope this will remind you of your visits to our country.

With warm personal regards, I remain,

Cordially,

John Gunther Dean

Enclosure:
as stated above.

Mr. G.K. Reddy,
Chief of Bureau, The Hindu,
IENS Building, Rafi Marg,
New Delhi.


# PAUL R. RAJAN

## ATTORNEY AT LAW

- *Real Estate
- *Personal Injury
- *Corporate Law
- *Commercial Law
- *Wills & Trusts
- *Estate Planning
- *Matrimonial
- *Immigration
- *Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING WEEKENDS APPOINTEMNTS AVAILABLE



MURTHY V. MUKKAVALLI

Certified Public Accountant

offers

Professional Services In :


* Taxation *
* Auditing *
* Budgeting *
* Accounting *
* Cash Management *
* Financial Planning *

97-25, 64th Avenue
Rego Park, N.Y. 11374.

Bus : (718)830-9221
Res : (718)544-4043

# పూజారి కోడలు

— కే. సరోజ
TORONTO, CANADA




"పూజారి గారి కోడలు
తాజారగ కాలు జారి
దబ్బున పడియెన్
మైజారు కొంగు తడసిన
బాజారె తిరిగి చూచి ఫక్కున నవ్వెన్"

శ్రీనాధుడి చాటు కవిత్వం అమోఘం, అద్భుతం. నాకే ఆడపిల్లా అలా కాలుజారి పడటం కనిపించదే! అమ్మనడగాలి ఎవరైనా నీళ్ళు తెస్తూ అలా కాలు జారిపడితే, తనకు చూపించమని.

అప్పుడు తనక్కూడా కవిత్వం వస్తుందేమో! అనుకుంటూ ఆ పద్యాన్ని నూట పదకొండవ సారి చదివాడు రామచంద్ర. అన్ని సార్లు పిడివేసినా, అంత రుబ్బినా ఆ పద్యం అతనికి కంఠస్థం కాకపోవటంతో... విసుక్కుంటూ, పుస్తకం అవతలికి విసిరేసి, ముసుగుతన్ని పడుకున్నాడు.

"బాబూ! రామచంద్రా! పాలు తాగు నాయనా!"

సీతమ్మ పాలగ్లాసుతో కొడుకు గదిలోకి అడుగుపెట్టి...

"మళ్ళీ పడుకున్నావా తండ్రీ! ఆ మహాతల్లి కోడలమ్మ ఏ నిమిషాన అడుగుపెట్టిందో కానీ...అప్పటినించీ ఇదే వరస.

బిడ్డపుట్టిన వేళా! కోడలొచ్చిన వేళా! అని ఊరికే అన్నారా? దాని దృష్టే తగిలింది. నా బిడ్డ ఎంత చిక్కిపోయాడో!" కోడల్ని నాలుగు తిట్టి, మెటికలు విరిచింది సీతమ్మ.

కోడల్ని తిట్టకపోతే సీతమ్మకు తిన్నది అరగదు. దుప్పటి లాగేసి పాలగ్లాసు కొడుకు నోటికందించింది.

కడుపునిండా పాలారగించి, బ్రేవ్‌మని త్రేన్పుతూ... "అమ్మా! మరేమో, మరేమో మొన్ననేమో

జానకి నన్ను తిట్టింది. నాకు చదువు రాదంది. నేను అమ్మకూచినట. నువ్వు ఆడ మన్నట్లల్లా ఆడతానట.

అమ్మ కొంగు పట్టుకుని గారాలు పోయాడు పాతికేళ్ళు దాటిన రామచంద్ర.

"ఆ..దాని మాటలకేంలే! మన ఇంటి కొచ్చిన ఆడది మనం చెప్పినట్లుపడుండాల్సిందే! నీకేం భయండా మేముండగా."

కొడుకు భుజం తట్టి ధైర్యం నూరిపోసింది సీతమ్మ.

"మరేమో! నిన్న పొద్దునేమో తెలుగు పుస్తకం చూపించి, "ఈ పద్యం అప్పచెప్ప గలవా!" అంది. ఎన్నిసార్లు చదివినా గుర్తుండటం లేదమ్మా! అందుకే జానకి వచ్చేలోపల చదువు

ఖుంటున్నానమ్మా! లేకపోతే సిగ్గేస్తుంది!. నిజంగానే జానకి ఎదురుగా ఉన్నట్లూ, తను అపజయం పొందినట్లూ, తల వంచుకుని సిగ్గుపడసాగాడు.

"నీకెందుకురా సిగ్గు? ఆరోగ్యం, అందం, సంపదా అన్నీ వున్నాయి. గుళ్ళో ఎంత లేదన్నా రోజుకి రెండు, మూడు వందలు కళ్ళచూస్తావు! ఇప్పటికీ మీ నాన్నకు ఆయన గుళ్ళో రోజుకి మూడువందలు (రూపాయలు) ఠంచన్గా వస్తుందాయె! ఇంకా ధోవతులూ, ఉత్తరీయాలూ, చీరలూ, రవికెల గుడ్డలూ, ఆకులూ, వక్కలూ, పండ్లూ, కొబ్బరిచిప్పలూ, నైవేద్యానికి వండిన అన్నం వస్తుంటే నేనెంత సుఖంగా ఉన్నానో నీకు తెలియదటూ?!
నేను వంట చేసేది ఒక పూటేగా!

నీ పెళ్ళానికి ఇవన్నీ అనుభవించే యోగం లేక అట్లా దుర్బుద్ధి పుట్టింది. పోతే పోనీయ్! అటువంటి వాళ్ళు లక్షమంది నీ పాదాల దగ్గరకొచ్చి వాలతారు.

ఆ పక్షి కోసం నువ్వేం చదవెయ్యక్కర్లేదు ఉన్న మతిపోయేట్లు... లే! లేచి, మొహం కడుక్కో! మీ నాన్న వచ్చే టైమైంది, భోజనం చేద్దాం నాన్న రాగానే."

రామచంద్ర మంత్రముగ్ధుడిలా లేచి, తల్లి వెనకే వెళ్ళి మొహం కడుక్కుని, డైనింగ్ హాల్లోకి నడిచాడు.

ఇంతలో గుడినుంచి భోజనం తెచ్చారు పూజారి కృష్ణయ్యగారు.

మెయిన్ రోడ్ మీద ఇదో పెద్దగేటు. ఆ గేటు లోపలికి వెళ్ళగానే ఒకదానివెనుకమరొకటి మూడు పెద్దపెద్ద ఇళ్ళుంటాయి. వాటిల్లో చివరి ఇల్లు సీతమ్మా, కృష్ణయ్యలది, సీతమ్మ బాగా డబ్బు కూడబెట్టి చక్కగా, ఇల్లు కట్టించింది. అందులో కొన్ని భాగాలు అద్దెకు కూడా ఇచ్చింది.

కృష్ణయ్యకు సీతమ్మ చెప్పిందే వేదం.

ఆమె 'తానా' అంటే...ఆయన 'తందానా' అంటాడు. వారి ఏకైక గారాబు తనయుడు రామచంద్ర. అతగాడికి 'అమ్మే' ప్రపంచం.

అట్లా పెంచిందా తల్లి.

"భారత దేశ ప్రధాని ఎవరూ?" అంటే "మా అమ్మే" అంటాడు విస్పందేహంగా.

అసలంతెందుకూ! "సూర్యుడెటు ఉదయిస్తాడురా?" అంటే "మా అమ్మ ముఖంలో" అంటాడు. అలాంటి జవాబులకి రామచంద్ర తడుముకోనక్కర్లేదు.

రామచంద్ర 'టెన్త్‌క్లాస్' పరీక్షలు ఢంకీలు కొట్టికొట్టి మార్చి-సెప్టెంబర్-మార్చి-సెప్టెంబర్ అంటూ బోర్డువాళ్ళని విసిగించాడు. ఆ విసుగు భరించలేక బోర్డువారు మరో ఇరవై మార్కులు అదనంగా కలిపి 'పాస్' లిస్టులో పడేసి, వదిలిందిరా 'జిడ్డు' అనుకుని, చేతులు దులుపుకుని బ్రహ్మాండంగా పిందారగించారు.

ఆ తరువాత భూప్రదక్షిణ చేసినంత అవస్థపడి అర్చకత్వం ట్రైనింగ్ పూర్తిచేశాడు మన హీరో.

జానకి తండ్రి పరంధామయ్య ఆ ఊళ్ళోనే మరొక గుళ్ళో పూజారి. ఆయనకి అయిదుగురు ఆడపిల్లలూ, ముగ్గురు మగపిల్లలూ. ఆయనకు నచ్చిన, అనుకూలమైన సంబంధం చూసి 'కన్యచెర' వదిలించుకున్నాడు.

పెళ్ళి వద్దనీ, రామచంద్ర పద్ధతి తనకే మాత్రం నచ్చలేదనీ జానకి ఏడ్చింది, మొత్తుకుంది, నిరసన వ్రతం చేసింది.

అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే అయ్యాయి. పరంధామయ్య తాను కట్నాలు ఇవ్వలేననీ, కలిసి వచ్చినప్పుడు కాలదన్నుకో రాదనీ, పదిహేడేళ్ళ కూతురు తమకు గుండెల మీద కుంపటి అనీ, జానకి జీవితంలో రాజీపడక తప్పదనీ ఆమె మెడలు వంచి పెళ్ళి చేశాడు.

"నాన్నమాత్రం ఏం చేస్తాడు? ఆయన అర్చకత్వం చేసే 'గుడి' చిన్నది. రాబడి తక్కువ, సంసారం గంపెడు, అందుకే నన్నిట్లా బలవంతం చేశాడీ పెళ్ళికోసం" అని సర్ది చెప్పుకుంది జానకి.

కానీ భర్త రామచంద్ర ఈషణ్మాత్రం కూడా వ్యక్తిత్వం లేనివాడూ, తల్లిమాట ఏదైన ఎదురాడ లేనివాడూ కావటంతో ఆమె అతనికి దగ్గర కాలేకపోయింది.

తనువు లేకమైనా ఆమె మనసు మాత్రం తీవ్రంగా దేన్నో అన్వేషించేది. అత్తగారు సీతమ్మ అందరి ముందూ కపట వాత్సల్యాన్ని నటించి, తరువాత తనని రాచి రంపాన పెట్టటం.

ఆ రోత గుండెలో చిచ్చు రగిల్చింది.

YOUR VIEWS AND SUGG-ESTI-ONS ARE VALUABLE

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372

TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)

RETAIL . WHOLESALE . EXPORT

MAIL ORDERS EXECUTED PROMPTLY

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

అందుకే ఆమె గతరాత్రి చెప్పకుండా ఇల్లు వదలి వెళ్ళిపోయింది.

* * *

సీతమ్మ ఇరుగూ - పొరుగూ, ఆమె ఇంట్లో వాటాల వారూ సీతమ్మ దగ్గర కొస్తే ధైర్యం లేకపోవటంతో, ఒకటే గుసగుసలూ చెవ్వులు కొరుక్కోవడమూ ప్రారంభించారు.

"సీతమ్మగారి కోడలు లేచిపోయిందటగా!" అని ఒకరు.

"అవునట. రాత్రి ఆ పిల్ల చీరపైకి ఎగగట్టి గేటుమీదనుంచి దూకుతుంటే, మా ఆయన చూసి, "కృష్ణయ్యగారితో చెప్పాడు" అని ఇంకొకరూ,

"ఆ పోక ఏం చేస్తుంది! సూర్యకాంతం లాంటి అత్త. ఆమె అడుగు జాడల్లో నడిచే కొడుకూ,

ఆ పిల్ల పారిపోవటమే మంచిది."

"ఏమోనమ్మా చోద్యం! లేచిపోయిందాన్ని మళ్ళీ రానిస్తారంటావా?"

"ఆ రానిస్తేమటుకూ ఆ పిల్ల వస్తుందా? వచ్చినా వుంటుందా?"

"అయినా బంగారం లాంటి పిల్ల ఈ అమ్మ చూచి వెధవని చేసుకుంది పాపం!"

ఇలా ఆ రోజంతా మాట్లాడుకుంటూ ఆకలి దప్పులు కూడా మర్చిపోయారా ఇల్లాండ్రు.

అవును మరి, వారి ఇంటి విషయం కాదు కనుక వారిక వేడుకగా వుంది.

* * *

"నాన్నా! అక్కడికి మళ్ళీ వెళ్ళమనకు నాన్నా!" దీనంగా అన్నది జానకి. జవాబు చెప్పకుండా.., నీళ్ళు తోడి, తోడి కొబ్బరి తాడు ఒరుసుకు పోయి, ఎర్రగా పుండ్లు పడిన కూతురి చేతుల వంక జాలిగా చూశాడాయన.

"నాన్నా! నేను నీకు అంత భారమా?"

"అది కాదమ్మా! యింకొక్కసారి వెళ్ళి చూడమ్మా"

"నాన్నా!"

"అవును తల్లీ! ఆడపిల్ల గల వాళ్ళం. వంతాలూ, పట్టింపులూ అంటూ మడికట్టు క్కూర్చుంటే కష్టం తల్లీ. మిగిలిన ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు..." ఆ పైన ఆయన మాట్లాడలేక పోయారు. దుఃఖంతో గొంతు పూడుకు పోయింది. కొంచెం సేపయ్యాక ఆయనే స్థిమిత పడి...

"నువ్విట్లా యిక్కడుంటే పెద్దకూతుర్ని మొగుడొదిలేశాడు. ఎటువంటిదో ఏమో? అంటూ లేనిపోని నిందలు వేసి కోడై కూస్తుంది లోకం. నిజానిజాలు ఆలోచించదు తల్లీ. ఆడ పిల్లలకు పెళ్ళిళ్ళు కాకపోతే నాకు స్థిమితం వుంటుందా, తల్లీ!"

అర్థం చేసుకున్నట్లు తల ఊపి..." సరే నాన్నా! సరే!" అంటూ అక్కడినుంచి లేచి వెళ్ళింది జానకి.

* * *

"ఒరే కృష్ణయ్యా! ఏవమ్మా సీతమ్మా!" మీ కోడలు జానకి లేచిపోయిందని నలు గురూ నాలుగు రకాలుగా అనుకుంటున్నారు. మీ శ్రేయోభిలాషినీ, అటు పరంధామయ్యకూ శ్రేయోభిలాషినీ, అందుకే ఈ చొరవ తీసు కుంటున్నాను.

అసలు దీనికి కారణం ఏమిటి? బాధ్యు లెవరూ?

"ఊరికే తిరి కూర్చుని ఏ ఆడపిల్లా అలా వెళ్ళిపోదు" అడిగాడు పూజారి కృష్ణయ్య దూరపు బంధువు మరో పూజారి సుబ్బారావ్. కృష్ణయ్య మాట్లాడలేదు. భార్యవైపు చూశాడు. సీతమ్మ ఏదో సైగ చేసింది. గొంతు సవరించుకుని...

"ఊ..., వెళ్ళి,..పోయింది" అన్నాడు.

"గట్టిగా మాట్లాడటానికి కూడా దమ్ము ల్లేవురా నీకు పెద్ద పూజారీ! ఆ కుర్ర పూజారి నిటు పిలువ్."

అమ్మ వెనుక ఒదిగి ఒదిగి కూర్చున్న రామచంద్ర పసిపాపాయిలా అమ్మవైపు భయం భయంగా బెదురు చూపులు చూస్తూ... (నోట్లో వేలొక్కటే తక్కువ) లేచి ఇవతలి కొచ్చాడు.

"నీ భార్య విషయం నువ్వేమంటావ్‌రా?"

"నాకిష్టమే కానీ, నన్ను చదువుకో మంటుంది"

"ఇకనుంచి ఆ మాట అనకపోతేనో?"

"ఏ...ర్వా......" అంటూ సీతమ్మ వైపు

PLEASE DO NOT LEND JYOTHI & LET THEM GET ONE SO THAT YOU CAN REAP BENEFITS BY INCREASED CONTENTS


# FORTH MARKETING

*143-01 HOLLY AVENUE*
*FLUSHING, NEWYORK - 11355*

GROWERS ** WHOLESALERS ** RETAILERS
*of all Tropical Vegetables & Fruits*

FRESH VEGETABLES JUST PLUCKED FROM GARDEN AVAILABLE EVERY WEEK

DRUMSTICKS ••• PAPRI ••• EGG PLANT ••• BITTER GOUARD
LONG BEANS ••• WINTER MELON ••• CHINESE SQUASH
INDIAN SQUASH ••• PICKLE MANGOES
FRESH CURRY & CORRIANDER LEAVES
AND MANY MORE

**VISIT OUR STORE WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS**

*Monday thro Friday : 9a.m. to 7 p.m.*
*Saturday, Sunday & Holiday : 9a.m. to 8p.m.*

We are just located adjacent to the HINDU TEMPLE SOCIETY OF NORTH AMERICA

*(718) 445-5700 Bus.* *(718) 353-7678 Res.*

చూసి...అమ్మ చిరునవ్వుకి అర్థం తెల్సుకుని....
లే......దు" అన్నాడు.

"సీతమ్మా! మొత్తానికి ఘటికురాలివే! అత్త గార్ని కాల్చుకుతిన్నావ్! మొగుణ్ణి నీ కనుసన్నల్లో వుంచుకున్నావ్! అంతవరకూ ఏదో బానే వుంది. కానీ యిప్పుడు నీ కోడలికి ఏ అవకాశమూ యివ్వకుండా కొడుకుని కూడా నీ కనుసన్నల్లోనే వుంచుకోవటం మహా నేరం. న్యాయంగా నీ పద్ధతి ప్రకారం అయితే...నిన్ను సాధించటం, నీ కొడుకుని అదుపాజ్ఞల్లో వుంచటం జానకి బాధ్యత! ఏమంటావ్!" నవ్వాడాయన.

ఆయనంటే వున్న గౌరవం వల్ల సీతమ్మ నోరెత్తలేదు.

మళ్ళీ ఆయనే అన్నాడు. "నేను వెళ్ళి ఆ పిల్లకు నచ్చ చెప్పి తీసుకు వస్తాను. యిక మంచైనా సవ్యంగా వుండండి. యింకోసారి ఆ పిల్ల ఇట్లా వెళ్ళిందో! మేమెవ్వరం మీ గడప తొక్కం" అన్నాడాయన ముక్కుపొడుం పీలుస్తూ.

"పీడాపోయె!" మనసులో అనుకుంది సీతమ్మ. పైకి మాత్రం..."అన్నగారూ! మీ మాట నాకు వేదం" అన్నది.

"నేనెలాగూ నాజమ్మని! కనీసం ఈ సుబ్బిగాడొస్తుంటే నా భార్యని వాలుగా అడుగుతాడు. అయ్యో! వీడు రాకపోతే ఎట్లా?"

మనసులో వాపోయాడు కృష్ణయ్య. తరువాత పరంధామయ్య ఇంటికి వెళ్ళి...నచ్చచెప్పి జానకిని తీసుకువచ్చారు మధ్యవర్తులు.

* * *

కాలం మరో ఆర్నెల్లు ముందుకుపరిగెత్తింది.

సీతమ్మ సాధింపులు మరీ శృతి మించుతున్నాయి.

"లేచిపోయిందానివి! లేచిపోయిందానివి!" అంటూ అసహ్యంగా మాట్లాడేది. "అవును, లేచిపోయాన్గా!" అనేవాడు రామచంద్ర. రామచంద్ర గుడికి వెళ్ళేంతవరకూ అతన్ని తన వెనక వెనకే తిప్పుకుని, లేకపోతే తనే అతని వెంట తిరిగి... అతనికేదో మారి పోస్తుండేది సీతమ్మ.

"అసలే కోతి, పైగా నిప్పులు తొక్కింది" అన్నట్లు, అమ్మే లోకం అనుకున్న రామచంద్ర మరీ దిగజారిపోయాడు.

భార్యమీద చెయ్యి చేసుకోవటం కూడా మొదలుపెట్టాడు. సీతమ్మ జానకిచేత ఇంటెడు చాకిరీ చేయించేది. ఎవరైనా వస్తేమటుకూ, "అమ్మాయి! జానకీ! తల్లీ! పాపా!" అంటూ ప్రేమ ఒలకబోసి నటించేది. వాళ్ళటు వెళ్ళగానే..

"అవిరి ఇసుమున తైలంబు తీయవచ్చు
..........................................
చేరి మూర్ఖునమను రంజింపరాదు" అంతే కాదు నాలో అతని ప్రతిరూపం ఊపిరిపోసుకుంటోంది. ఆ 'రూపాన్ని' రూపుమాపేస్తాను. కొత్త జీవితాన్ని ప్రారంభిస్తాను..."

"జానకీ!"

తల్లీ, తండ్రీ ఇద్దరూ ఒక్కసారిగా తృళ్ళిపడ్డారు.

"ఎందుకంత ఖంగారు? యిందులో తప్పేం లేదు. తప్పనుకుంటే అన్నీ తప్పులే. అసలు నేనిట్లా రావటమే తప్పు.

నేను మరో మూర్ఖుడికి జన్మనివ్వదల్చుకోలేను. ఏదో మాట్లాడబోయి ... తమాయించుకున్నారు తల్లీ తండ్రీ.

అవును మరి, తమ కూతురు లోకం పోకడ తెల్సిన జ్ఞానిలా మాట్లాడుతుంటే.

"అమ్మా! జానకీ! నువ్వా కసాయివాళ్ళ దగ్గరకు వెళ్ళక్కర్లేదమ్మా---వెళ్ళక్కర్లేదు." ఒక్కసారే అన్నారు పరంధామయ్య దంపతులు.

* * *

జానకి తనుఅనుకున్నది సాధించింది. దానితో పాటు అనుకోనిది కూడా లభించింది. మల్లెలూ, కదంబం మాలలు కట్టి ప్రతిరోజూ ఉదయాన్నే అందరి ఇళ్ళకూ తీసుకువెళ్ళి వాడుకగాయిచ్చేది. జానకి మాటనేర్పరితనం చూసి అందరూ ఆమె దగ్గరే కొనేవారు. ఇంట్లో కూర్చుని, ప్రైవేటుగా బి.ఏ. మొదటి సంవత్సరం చదువుతోంది. సాయంత్రాలు గుడికి వెళ్ళి... తండ్రికి చేదోడు-వాదోడుగా వుండేది. ఫలితంగా గుడికి వచ్చే భక్తుల (జానకి భక్తులు) సంఖ్య పెరగసాగింది.

ఓ శుభముహూర్తాన—

క్రొత్తగా వచ్చిన దేవస్థానాల అధికారి అమ్మవారి కంటే ముందుగా ఈ అమ్మాయిని చూసి వలచాడు. ఆ అందాల బాల పూజారి గారి పాప అని తెల్సుకుని, పూజారి గారితో సంప్రదించాడు. పరంధామయ్యగారు ఏదీ దాచకుండా వున్నది వున్నట్లు చెప్పారు. ఆమె గతంతో తనకెలాంటి సంబంధమూ లేదని చెప్పి... ఆమెను పెళ్ళాడాడు శ్రీపతి.

జానకి ఆనందంగా పతిని క్రీగంట చూస్తూ... తనకెంతో యిష్టమైన శ్రీనాథుడి చాటువును తనకు అన్వయించేలా చదివింది-

అంటూ ఆమెను ప్రశంసాపూర్వకంగా చూశారందరూను.

తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూ జానకిని చూసి ముసిముసిగా నవ్వుతుంటే...

అలవాటుకు విరుద్ధంగా సుమసిగ్గు దొంతరలుగా వచ్చి ఆమెను తికమకపెట్టగా—

తల వంచుకుంది శ్రీమతి జానకీ శ్రీపతి.

— కె.సరోజ

"వనితాజ్యోతి" నుండి కృతజ్ఞతలతో
— కి.ర. —

## మార్నింగ్ వాక్

తెల్లారుతున్న అప్పుడప్పుడే తెల్లవారబోతోంది. ప్రశాంతంగా ఉంది ఆకాశం ఆ సమించడానికి సిద్ధంగా ఉన్న నెలవంక. తమ మెరుపును కొద్దికొద్దిగా పోగొట్టుకొంటున్న నక్షత్రాలు. చూస్తున్నవారికి వీడ్కోలు ఇస్తున్నాయి దూరంగా మైక్‌లోంచి సుప్రభాతం అలా ప్రాతఃకాలంలో హాయిని గొలిపే వాతావరణంలో అలా అలా నడుస్తూ లోకం ఎలా మేల్కొంటుందో చూడాలనిపించింది. ఇంటి నుంచి బయలుదేరాను పని మనుషులు త్వరత్వరగా కళాపి చల్లి ముగ్గులు పెట్టేస్తున్నారు దేశం అభివృద్ధి చెందుతుంటే మన సంప్రదాయాలు మరుగునపడతాయి. అంటారు చాలామంది. అది ఎంత వరకు నిజం? నా ప్రశ్నకు సమాధానం నిరాశనే ప్రసాదించింది— గృహలక్ష్మి చేయవలసిన పని మరొక స్త్రీ చేస్తోంది కూలికి.

అంతవరకు ప్రశాంతంగా ఉంది. కాని. ఇప్పుడిప్పుడే శక్తిని పుంజుకున్నట్లు కార్లు. బస్సులు ఒక్కొక్కటి పోతున్నాయి. రోడ్డు ప్రక్కనే వణికిపోతూ పడుకున్నాడు ఒక ముసలి తాత. జాలి. బాధ పెదులు తిరుగుతోంది. కానీ చలిని ఆపటానికి నేను వేసుకున్న శాలువాను కప్పలేను. అది మా అత్తగారు ప్రేమగా ఇచ్చిన కానుక. అది ఇచ్చేస్తే నా భార్య పెట్టే ఏడుపు ముఖం చూడలేను.

రైలు పట్టాలు మెలికలు తిరిగిపోతూ మానవ జీవితపు వంకరలని చూపిస్తున్నట్లున్నాయి. ఎర్రటి ముద్దలా ప్రవేశిస్తున్నాడు రవి. ప్రకృతిని ఎంత చూసినా తనివి తీరదు. చూసిన కొద్దీ మారే రంగులు మాంత్రికుడు మాయల్లాలా ఉంటాయి. దృష్టి పేవ్‌మెంట్ మీదికి మరలింది. ఇది మా హక్కు అన్నట్లు నిద్రపోతున్నారు కొందరు వరుసగా. కొంతలో కొంత మేలు వీళ్ళకు కప్పుకుందుకు దుప్పటయినా ఉంది. రవ్వంత తృప్తి మదిలోకి వచ్చింది. కానీ అసలు ఇలా ఎందుకు జరుగుతోంది? కొందరికి మూడు అంతస్తుల భవనాలు ఎందుకు నిలయంకావాలి? మరి కొందరికి తమ రిక్షాలే నివాసాలు. రైల్వే స్టేషన్. బస్ స్టాండులే వారి ఇళ్ళు ఎందుకవ్వాలి? ఎక్కడుంది లోపం?

డబ్బుగలవాడు మిద్దె మీద మిద్దె కడుతుంటే మిగతా వాళ్ళు బీదలు కాక ఎలా మిగులుతారు? ఒకప్పటి బిచ్చగాడు లాటరీ టిక్కెట్టుతో లక్షాధికారి అయినా పది పైసలు రాల్చటానికి. జేబులో చెయ్యి దూర్చటానికి గంటన్నరసేపు ఆలోచిస్తాడు. మనుషుల మనస్తత్వాలు ఇలా ఉండబట్టే దేశం ఇలా తగలడుతోంది— స్వగతంలో అనుకుంటూ ముందుకు కదిలాను. పగలు అనే పేరుతో జరిగే అరాచకాలన్నిటిని చూడటానికి సిగ్గుపడుతున్నాను అన్నట్లున్నాడు సూర్యుడు చలికి ఉండ చుట్టుకుపోయిన బీద శరీరాలు ఆ వేడి కిరణాలకు మెల్ల మెల్లగా లేస్తున్నాయి. తనను తనే నమ్మలేని ఈ లోకంలో ఇతరుల మీద నమ్మకాన్ని ఎలా పెట్టుకోగలం? ప్రశాంతత కోసం వెదుకులాడుతూ నేను వస్తే ఈ ఉదయం నాకు అశాంతినే ఇచ్చింది. ఈ జనులు పడుతున్న అవస్థలు చూడలేక మార్నింగ్ వాక్‌కి తిలోదకాలు ఇచ్చి ఇంటి ముఖంపట్టా.

—యలమర్తి అనూరాధ

## నెచ్చెలి-ముచ్చట్లు

"విరుల గుత్తుల శిరము హత్తుకు, సరస
వాక్కుల, ప్రేమ దృక్కుల, మధుర హాసము
మనోల్లాసము కల్పన మొనరించెడు
ముచ్చటయిన నెచ్చెలిరూపము, నా కనులలో
నందగించుచు, నాట్యమాడుచు శ్రమ మర
పించి సౌఖ్యమెంతయొ కూర్చెడున్"—
ఎదలోని యథార్థానికి అద్దం పట్టుచు
ఓ చిన్ని కవిత నా కలం నుంచి వెలువడింది.
ఈ చిరు కవిత నీ గుండెపై నర్తిస్తుందని,
నా కలలు నిజం అవుతాయని ఆశిస్తున్న—
...కిరణ్మయి
JERSEY CITY, NJ

*DAMA VENKAIAH 

# I.R.A. AFTER TAX REFORM

The Tax Reform Act of 1986 could impact your IRA strategy for 1987 if you or your spouse belong to an emloyer-funded retirement plan such as a corporate pension or profit-sharing plan, a 401(k) plan, a Keough plan, or a 403(b) Tax Deferred Annuity (TDA).

The amount of IRA contribution allowed has not changed-you may continue to contribute up to $2,000 ($2,500 if you are married and your spouse is not emloyed) to an IRA each year. However, you may not be able to take a 1987 tax deduction for all or part of your IRA contributions if you are an "active participant" in a retirement plan.

Q: WHAT IS THE MAXIMUM IRA TAX DEDUCTION AFTER 1986?

A: Your maximum IRA tax dedcution will depend upon your tax filing status: single, married filing separately, or filing jointly. Use the table below to determine your maximum IRA tax deduction after 1986.

| SINGLE TAXPAYER | | MARRIED FILING JOINTLY | | |
|---|---|---|---|---|
| ACTIVE PARTICIPANT | ADJUSTED GROSS INCOME (AGI) | ACTIVE PARTICIPANT | ADJUSTED GROSS INCOME (AGI) | MAXIMUM DEDUCTIBLE |
| NO | N/A | NEITHER | N/A | $2,000 |
| YES | Less than $25,000 | Either or both | Less than $40,000 | $2,000 |
| YES | $25,000 to $35,000 | Either or both | $40,000 to $50,000 | $2,000 to 200 |
| YES | $35,000 or more | Either or both | $50,000 or more | 0 |

Q: WHO IS AN ACTIVE PARTICIPANT?

A: An "active participant" is someone who benefits from an employer-sponsored retirement plan. Your employer will probably notify you on your W-2 wage statement whether you are an "active participant" for 1987 or any subsequent calendar year. Ask your employer or your tax advisor to know if you are an active participant.

Q: WHEN SHOULD I CONTRIBUTE TO MY IRA?

A: The sooner the better! You don't have to wait until you know whether you qualify for a deduction. Delay could cost you thousands of dollars-$2,000 invested the first day of every year accumulates (tax-sheltered) to $98,846 after 20 years at 8% interest. The same amounts contributed on the last day of every year accumulate (tax-sheltered) to only $91,524.

If your compensation for the year will exceed $2,000 ($2,250), you may contribute $2,000 ($2,250 if you are married and your spouse is not employed) to your IRA at any time during the taxable year, and up to April 15 of the following year. All contributions (both deductible and non-deductible) may be made to the same IRA. After all of your IRA contributions for the year have been made, you can determine how much is deductible and how much is nondeductible. Report these amounts on your tax return.

Don't dealy-get your IRA working for you as soon as possible!

Q: SHOULD I CONTRIBUTE IF I DON'T GET A DEDUCTION?

A: While Congress limited the deductibility of IRA contributions after 1986, they also recognized the need for some type of tax incentive to encourage Americans to save for their retirement. As a result, they created nondeductible IRA contributions.

The maximum nondeductible IRA contribution for any tax year is equal to $2,000 ($2,250 if you are married and your spouse is not employed) minus your deductible IRA contributions.

Nondeductible IRA contributions work just like deuctible IRA contributions-except for the tax deduction. All of the other IRA rules apply-including the one that allows all earnings to accumulate tax-free until withdrawn from the IRA.

Even after paying taxes at the same rate on withdrawals from the IRA when you retire you'll have more money with the IRA than with the fully taxable investment. ANd you may even be in lower tax bracket when you retire.

*TAX INSURANCE & PENSION CONSULTANT

 ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS. K.V.RAO.

1. Yes ! the heart takes plenty of'rest'. At the normal rate of 72 beats per minute (i.e., a beat every 0.8 sec), it contracts for 2/5ths of the time and relaxes 3/5ths of the time. This is much more when you are relaxing or resting.
2. There are "207 plus" bones, although in some persons, it could be less, if the coccyx (the tip of spine) has less than 5 bones. It is said as "207+" because, many of us develop one or more sesamoid bones in our hands and feet as age advances. In a way, sesamoid bones are not true bones since they do not develop from cartillage.
3. By far the commonest cause of deafness, is wax in ears. Next commonest - infections.
4. Believe it or not, ears and nose, being cartillagenous till the end, can grow ! Deposition of calcium and hardening of ears takes place in some diseases. (eg : Addison's)
5. Liver and posterior part of the pituritary gland are documented to have both arterial and venous bllod supplies. Parts of other endocrine glands are also thought to have both arterial and venuos blood supplies, but not documented.
6. Every organ/tissue gets bllod supply in the 'beginning', although some lose their blood supply in adulthoood. Hair follicle continues to get blood, while hair has none; nail-bed gets blood supply, but not the nail; lens and cornea of the eye do have blood supply before birth, but not after birth; some parts of the articular cartillage of the joints do not get any blood - they get their oxygen from the joint fluid.
7. Liver, which is about 2½-3kgs in an avg 75 kgs person. Brain is the second heaviest.
8. Phocomelia means abscence of a limb either fully or in part at birth.
9. I am sure you know these : The 5 sensations are : touch, taste, visison, hearing and smell. Sixth sense ? Well ! That's phantomised gut feeling !
10. The height of a person is almost always longer than his arm span, except in certain races, and in few diseases like Marfan's syndrome.
11. We are all blessed with 2 kidneys; and actually we need 1/10th of ONE kidney for normal survival ! In certain disease like chronic nephritis, both the kidneys become so much diseased that not even 10% of one kidney is functioning good - and it is at this time, they need dialysis or kidney transplant. For the same reason, a normal healthy person can always 'donate' one of his kidneys safely !
12. Kidneys are in the'back' part of the body, near the spine. Although the left is slightly at a higher level than the right, both are opposite the last 3 ribs. The navel is approximately at the level of 1st lumbar vertebra (in fat persons, it is at a much lower level, unless surgically corrected) and so the kidneys are at a higher level.
13. Instincts are those with which man is born. These do not require any'teachers'. Others can guide to do these instinctive things better and so also man's superior and intelligent thinking. The instincts are : Sucking, swallowing and eating - is one group; Discarding the wastes of the body, is anothr group; walking, running, swimming etc is another group; defence and offence for survival is another group; taking rest and sleeping is another group; sexual instincts and propagation of species is another group. One can control any or all of these, but perhaps not for ever !
14. Amongst all known disabilities - cardiac,respiratory, neurological, mental and orthopedic ones, the worst is the orthopedic one - person is in constant pain !
15. People live longest in Iceland and in Japan, according to the latest statistics. In USA, they live longest in Hawaii and shortest in Washington DC.
16. Appendix.
17. By far the commonest joint effected is the knee joint (because it is the most frequently injured joint in childhood and arthritis develops in 'injured' joints more easily; and also 'wear and tear' in a heavy set person, makes it more suceptable).
18. This is a tricky question.The actual brain cells, called neurons, do not proliferate after birth ! The connective tissue of the brain, can grow uptocertain age. The skull attains 90 to 95% of adult size by the age of 7-8 years ! In oterh words, unlike other tissues, like heart, lungs, bones, it does not grow upto 18 years.
19. None ! All could start and become worse silently. That's why one should have check up !
20. Even now, infections are the commonest cause of death in India at all ages!

# WE GO HOME EVERY DAY.

When you want to go home to India you naturally think of Air-India. We go home every day. We depart every night from New York to London and India. We have the fastest flights, too.

What's more, you'll feel at home the moment you board an Air-India flight. We have Indian flight attendants. We have four channels of Indian music. We provide you with the latest Indian movies. And we offer you the authenticity of vegetarian and non-vegetarian Indian cuisine. And western cuisine, too.

There's no place like home. And no airline like Air-India.

Come home with us. We're your airline.




एअर-इंडिया


**AIR-INDIA**

**WE'RE YOUR AIRLINE**

For arrival and departure information 718-632-0100
TOLL FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; New York City 212-751-6200 • For Reservation Cancellations-212-751-8398

# SAPNA SAREES & APPLIANCES

ONE STOP SHOPPING



FOR YOUR NEEDS

**LOW, LOW PRICES ON**

110-220 Volts
Electrical &
Electronic Appliances

అందమైన చీరలు
సరసమైన ధరలు

Watches
Cameras
Vedeos • TV's
Luggages
Pens, etc.

*Mail Orders Accepted.*

★ ★ 116 East 28TH Street ★ ★
(Between Park & Lexington Avenues)
New York, NY 10016
Tel: (212) 689-6182

# Sam and Raj Appliance Discount Center

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES—UP TO 45% OFF

•

LARGE SELECTION OF SONY TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & COM CORDERS

•

CANON COPIER

•

OPEN 7 DAYS

(718) 651-6969

(718) 446-1004

WE CARRY ALL OF THESE ITEMS — PLUS MUCH MORE
SELECTIONS AT VERY COMPETITIVE SAVINGS!

**37-08 74th ST., JACKSON HTS., QUEENS**

NEW YORK 11372